VC NEWS
# వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...
TELUGU DAILY NEWS
www.veguchukkanews.com
శుక్రవారం 05 ఏప్రిల్ 2024
సంపుటి.01 సంచిక.255

## ఆర్గానిక్ ప్రమాద బాధితులకు హరీష్ పరామర్శ

### మృతుల కుటుంబాలకు 50 లక్షలు ఇవ్వాలని డిమాండ్



సంగారెడ్డి: ఆర్గానిక్ పరిశ్రమ పేలుడులో క్షతగాత్రులై ఎంఎన్ఆర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారిని మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, సునీత లక్ష్మారెడ్డి, మెదక్ భారాస అభ్యర్థి వెంకటరామరెడ్డి పరామర్శించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు, క్షతగాత్రులకు రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.

# ప్రజాస్వామ్య పరిరక్షణ కాంగ్రెస్‌కే సాధ్యం



2 లో

## నల్లగొండలో త్రిముఖ పోరు

గత అసెంబ్లీ ఎన్నికల్లో సత్తా చాటిన కాంగ్రెస్

మరోమారు విజయంపై దృష్టి పెట్టిన హస్తం పార్టీ



2 లో

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

అభినందించిన ఖర్గే తదితర నేతలు.

- బిఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదు
- గత పాపాలకు బాధ్యత లేదన్నట్లుగా బిఆర్ఎస్ వైఖరి
- వ్యక్తిగత, రాజకీయ అవసరాలకు ట్యాపింగ్ దుర్వినియోగం
- బిఆర్ఎస్ చేసిన తప్పులను కాంగ్రెస్ చేయదు
- తెలంగాణలో 12 నుంచి 14 సీట్లు గెలవబోతున్నాం
- తుక్కుగూడ నుంచే కాంగ్రెస్ సమరశంఖం పూరిస్తాం
- డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క వెల్లడి



**రంగారెడ్డి:** దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణకు ఏకైక దిక్కు కాంగ్రెస్ మాత్రమేనని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. అవాస్తవాలు మాట్లాడే బీఆర్ఎస్ ప్రతిపక్షంగా కూడా పనికిరాదని ఎద్దేవా చేశారు. 10 ఏళ్లు పాలించిన బీఆర్ఎస్ నాయకులు గత పాపాలకు బాధ్యత లేదంటే ఎలా అని నిలదీశారు. దేశ భద్రతకు వాడాల్సిన కమ్యూనికేషన్ వ్యవస్థను కేసీఆర్, కేటీఆర్ వ్యక్తిగత అవసరాలకు వినియోగించారని ధ్వజమెత్తారు. తుక్కుగూడలోని ' జన గర్జన' సభ ఏర్పాట్లను గురువారం నాడు పరిశీలించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. కదం తొక్కుదాం.. కాంగ్రెస్ తడాఖా దేశానికి చాటుదామని పిలుపునిచ్చారు. తుక్కుగూడ ' జన గర్జన' సభ ఈ దేశానికి దిశానిర్దేశం చేయనుందని చెప్పారు. లోక్‌సభ ఎన్నికల మ్యానిఫెస్టోను తుక్కుగూడ సభ నుంచే ఏఐసీసీ నాయకత్వం ప్రకటించనుందని తెలిపారు. వ్యక్తిగత కుటుంబ జీవితాలు, వ్యాపారాలు, అధికారులు, జడ్జీలు ఏం మాట్లాడుకుంటున్నారో నిబంధనలకు విరుద్ధంగా బీఆర్ఎస్ నేతలు తెలుసుకున్నారని విరుచుకుపడ్డారు. జూన్ మాసంలో వచ్చిన వర్షాలను కేసీఆర్ ఒడిసి పట్టలేదన్నారు. అవసరం లేకున్నా గొప్పల కోసం నాగార్జున సాగర్ నీటిని కిందికి ఎందుకు వదిలారని ప్రశ్నించారు. 64.75 లక్షల మంది రైతులకు రైతుబంధును రైతుల ఖాతాల్లో వేశామని తెలిపారు. రైతుబీమా కింద రూ. 1500 కోట్ల ప్రీమియం ప్రభుత్వమే చెల్లించిందని అన్నారు. ప్రతినెలా ఒకటో తేదీనే ఉద్యోగులు, పెన్షనర్లకు జీతాలు అందజేస్తున్నామని చెప్పారు. 30 వేల ఉద్యోగాలను మూడు నెలల్లో ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను ప్రక్షాళన చేశామని అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం వరకు వరంగల్ నుంచి మహబూబ్‌నగర్ వరకు తుక్కుగూడ సభకు కదలి రావాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ చేతగాని తనం వల్లే తెలంగాణలో నీటి ఎద్దడి వచ్చిందని భట్టి విక్రమార్క అన్నారు. వర్షాకాలంలో పడిన వర్షాల కారణంగా వచ్చిన నీటిని వడిసి పట్టుకోకుండా ఇప్పుడు రాష్ట్ర ప్రజలకు నీటిని ఎందుకు అందించడం లేదని మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఎద్దేవా చేశారు. అయినా రాష్ట్రంలో నీటి సమస్య ఉండకూడదని యుద్ధ ప్రాతిపదికన పనిచేసి నీటి సమస్య లేకుండా చేశామని చెప్పారు. పొలాల్లో పెట్టే దిష్టి బొమ్మల వలే పొలాల వెంట మాజీ సీఎం కేసీఆర్ తిరుగుతూ నీళ్లు అందించలేదని మాట్లాడుతున్నారని మండిపడ్డారు. దశాబ్ద కాలంలో కాంగ్రెస్ కోసం పని చేసిన ప్రతి ఒక్కరికీ పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌లో గతంలో ఉన్నవారు కూడా కాంగ్రెస్ నాయకులేనని బీఆర్ఎస్ ఖాళీ అవ్వడం ఖాయమన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ రెండు పార్టీలు కాంగ్రెస్‌కి పోటీనే కాదని భట్టివిక్రమార్క చెప్పారు. దేశంలో బీజేపీ పతనం మొదలైంద న్నారు. యువత భవిష్యత్ దృష్ట్యా ఆచి తూచి ఓటు వేయాలని కోరారు. మనందరి భవిష్యత్ వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మనం వేసే ఓటు మీద ఆధారపడి ఉంటుందన్నారు.



# మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

- అవినీతి కేసుల్లో ఆడవారికి బెయిల్ ఇవ్వరాదు
- అప్రూవర్‌కు బెదరింపులు..ఆధారాలు ధ్వంసం
- కవితపై కోర్టులో ఇడి వాదనలు
- సోమవారానికి తీర్పును వాయిదా వేసిన కోర్టు

2 లో

# ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

- బిఆర్ఎస్ గుర్తింపును ఇసి వెంటనే రద్దు చేయాలి
- పౌరుల హక్కులకు భంగం కలిగించిన వారిని కఠినంగా శిక్షించాలి
- ఈ వ్యవహారంలో ఉన్నతస్థాయి దర్యాప్తు సాగాలి
- గవర్నర్‌ను కలిసి దర్యాప్తు కోసం విన్నవిస్తాం
- కేంద్రమంత్రి కిషన్ రెడ్డి వెల్లడి



2 లో



# నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

- వారి ఉపాధిపై దెబ్బకొట్టిన సర్కార్
- కాంగ్రెస్ రాకతో చీకట్లు అలముకున్నాయి
- వెంటనే ఆదుకునే ఏర్పాట్లు చేయాలి
- సిఎం రేవంత్ రెడ్డికి కెటిఆర్ బహిరంగ లేఖ

2 లో

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు

- లోతైన దర్యాప్తుతో వెలుగులోకి సంచలన విషయాలు
- ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంలోనూ ట్యాపింగ్
- రాధాకిషన్ రావు కనుసన్నల్లో మొత్తం వ్యవహారం
- ఫలితాల తరవాత
- హార్డ్ డిస్క్‌ల ధ్వంసం
- వెస్ట్ జోన్ డీసీపీ
- విజయ్‌కుమార్ వెల్లడి

*పెను సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు తిరిగింది. ఈ వ్యవహారం రాజకీయాలకు కేంద్ర బిందువుగా మారింది. కేసు లోతుల్లోకి వెళ్లేకొద్దీ.. సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. తాజాగా ఫోన్ ట్యాపింగ్ కేసులో ఫాంహౌస్ ఎపిసోడ్ తెరపైకి వచ్చింది. ఈ కేసుకు సంబంధించి వెస్ట్ జోన్ డీసీపీ విజయ్‌కుమార్ సంచలన విషయాలను వెలుగులోకి తీసుకొచ్చారు. గురువారం నాడు ఆయన మీడియాకు పలు విషయాలను వెల్లడించారు.*

2 లో



# నల్లగొండలో త్రిముఖ పోరు

**నల్గొండ:** నల్లగొండ పార్లమెంటుపై ప్రధాన రాజకీయ పార్టీలు ఫోకస్ పెట్టాయి. ఆయా ప్రధాన పార్టీలు ముమ్మర కసరత్తు అనంతరం అభ్యర్థులను ప్రకటించాయి. సిట్టింగ్ స్థానాన్ని కైవసం చేసుకునేందుకు అధికార కాంగ్రెస్ గట్టి పట్టుదలతో ఉంది. గతంలో ఇక్కడి నుంచి ఉత్త్ కుమార్ రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట మినహా ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్ జెండా పాతింది. ఈ క్రమంలో ఎలాగైనా కాంగ్రెస్‌ను ఢీకొని సత్తా చాటాలని కమలం, గులాబీ పార్టీలు ఎత్తుకు పై ఎత్తులు వేస్తున్నాయి. నియోజకవర్గాల వారీగా ఆయా పార్టీల అంతర్గత సమావేశాలతో అభ్యర్థులు తమ పార్టీ శ్రేణుల్లో జోష్ నింపుతున్నారు. నల్గొండలో పాగా వేసేందుకు ప్రధాన పార్టీలు ముమ్మరంగా కసరత్తు చేస్తున్నాయి. గెలుపు కోసం అధికార, విపక్షాలు వ్యూహరచనల్లో మునిగి తేలుతున్నాయి.గతంలో మాదిరిగానే ఎంపి ఎన్నికల్లో అధికార పార్టీపై ఉన్న వ్యతిరేకత కలసి వస్తుందని గులాబీ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే తమ సిట్టింగ్ పార్లమెంటు స్థానాన్ని నిలబెట్టుకునేందుకు హస్తం పార్టీ నేతలు వ్యూహరచన చేస్తున్నారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డి తనయుడు కుందూరు రఘువీర్ రెడ్డి నల్గొండ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలోకి దిగడంతో తండ్రి జానారెడ్డి, రఘువీర్ రెడ్డి సోదరుడైన నాగార్జునసాగర్ కాంగ్రెస్ నాయకుడు కుందూరు జయవీర్ రెడ్డి సైతం ఈ ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నారు. పార్లమెంటు పరిధిలోని సీనియర్లయిన మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మిగతా ఎంఎల్ఎలంతా కలసి తన కుమారుడు రఘువీర్ రెడ్డి గెలుపునకు కృషి చేయాలని జానారెడ్డి కోరినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలోనే ఆయా నియోజకవర్గాల పరిధిలో ముఖ్య కార్యకర్తలు, నాయకులతో ఆత్మీయ సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్లమెంటు ఎన్నికల్లో 5 లక్షల మెజార్టీ లక్ష్యంగా పని చేయాలని సీనియర్ నాయకుడు జానారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

1952లో నల్గొండ పార్లమెంటు నియోజకవర్గ ఏర్పాటు తర్వాత మొదట్లో కమ్యూనిస్టులు గెలవగా ఆ తరువాత ఓసారి టిడిపి, అనంతరం కాంగ్రెస్ అభ్యర్థుల హవా కొనసాగింది. 2019 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి ఉత్తమ్ కుమార్ రెడ్డి 25 వేల 682 ఓట్ల తేడాతో విజయం సాధించారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు సెగ్మెంట్‌లకు గాను బిఆర్ఎస్ నుండి ఆరుగురు ఎంఎల్ఎలు గెలవగా, కాంగ్రెస్ నుంచి ఉత్తమ్ ఒక్కరే గెలిచారు. అయినప్పటికీ ఎంఎల్ఎగా గెలిచిన ఉత్తమ్ నల్గొండ ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో సీన్ రివర్స్ అయింది. నల్గొండ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ సెంగ్మెంట్‌లకుగాను ఆరు సెగ్మెంట్‌లలో ఎంఎల్ఎ గెలవగా, ఒక్క సెంగ్మెంట్‌లో మాత్రమే బిఆర్ఎస్ విజయం సాధించింది. ఇదిలా వుంటే బిజెపి సైతం సంప్రదాయానికి భిన్నంగా హుజూర్‌నగర్ బిఆర్ఎస్ మాజీ ఎంఎల్ఎ శానంపూడి సైదిరెడ్డికి పార్టీ కండువా కప్పి నల్గొండ ఎంపి అభ్యర్థిగా ప్రకటించింది. ఈ అనూహ్య ప్రకటించడంతో ఆ పార్టీ శ్రేణులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేశారు. సైదిరెడ్డి 2018 అసెంబ్లీ ఎన్నికల్లో స్వల్ప తేడాతో కాంగ్రెస్ సీనియర్ నేత, పిసిసి మాజీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో ఉత్తమ్ కుమార్ రెడ్డి నల్గొండ ఎంపిగా ఎన్నియ్యారు. దీంతో ఆయన తన హుజూర్‌నగర్ ఎంఎల్ఎ సీటుకు రాజీనామా చేయడంతో వచ్చిన ఉప ఎన్నికలో అదే పార్టీ నుంచి ఉత్తమ్ సతీమణి పద్మావతి రెడ్డిని బరిలో నిలిపారు. అయితే గులాబీ అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డి దాదాపు 44 వేల మెజార్టీతో పద్మావతి రెడ్డిపై గెలుపొంది రికార్డు సృష్టించారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థిగా ఓటమి చెందిన శానంపూడి సైదిరెడ్డిని బిజెపిలోకి ఆహ్వానించిన మరుచటిరోజే ఆయనకు నల్గొండ ఎంపి టికెట్ ప్రకటించారు. అయితే పార్టీ పెద్దల జోక్యంతో సైదిరెడ్డి పార్టీలోని అందరు నేతలను కలుపుకొని వెళ్ళడమే కాకుండా నల్గొండ మేనిఫెస్టోను రూపొందించే పనిలో ఉన్నట్లు తెలుస్తోంది. ఇక అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోల్పోయిన గులాబీ పార్టీకి కీలకమైన పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేయడానికి ముఖ్యమైన నాయకులందరూ ముఖం చాటేస్తున్నారు. కాగా, మాజీ ఎంఎల్ఎ కంచర్ల భూపాల్ రెడ్డి సోదరుడు కంచర్ల కృష్ణారెడ్డి ఎన్నికల బరిలో దిగేందుకు ముందుకు వచ్చారు. అంతకుముందు శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి తనయుడు గుత్తా అమిత్ రెడ్డి పోటీ చేస్తారని ప్రచారం జరిగినా సొంత పార్టీ నేతలే తీవ్రంగా వ్యతిరేకించడంతో ఆయన వెనక్కి తగ్గారు. తరువాత మాజీ ఎంఎల్‌సి తేరా చిన్నపరెడ్డి పేరు వినిపించినా లిక్కర్ కేసులో బిఆర్ఎస్ ఎంఎల్‌సి కల్వకుంట్ల కవిత అరెస్టు సహా ఇతర రాజకీయ పరిణామాలతో ఆయన ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు.అయితే ప్రస్తుతం తేరా చిన్నపరెడ్డి బిజెపి వైపు చూస్తున్నారని జోరుగా ప్రచారం సాగుతోంది. ఈ క్రమంలోనే కంచర్ల కృష్ణారెడ్డిని నల్గొండ ఎంపి అభ్యర్థిగా గులాబీ అధినేత కెసిఆర్ ప్రకటించారు. 2022లో మునుగోడు ఉప ఎన్నికలో, ఆ తరువాత 2023 అసెంబ్లీ ఎన్నికల్లో మునుగోడు టికెట్ కోసం కంచర్ల కృష్ణా రెడ్డి తీవ్రంగా ప్రయత్నించారు. అప్పటి రాజకీయ సమీకరణల నేపథ్యంలో ఆయనకు టికెట్ దక్కలేదు. మొత్తానికి నల్గొండ పార్లమెంటు అభ్యర్థిగా కంచర్ల కృష్ణారెడ్డిని ప్ర కటించడంతో ఇకపై ముఖ్య కార్యకర్తల సమావేశాలు సహా నియోజకవర్గాల వారీగా సభలు, సమావేశాలతో ముందుకెళ్ళాలని గులాబీ శ్రేణులు భావిస్తున్నాయి.

## మద్యం కేసులో కవితే అసలు సూత్రధారి

**న్యూఢిల్లీ:** దిల్లీ మద్యం కేసులో అరెస్ట్ అయి ప్రస్తుతం తిహార్ జైల్లో ఉన్న ఎమ్మెల్సీ కవిత బెయిల్ పిటిషన్‌పై రౌజ్ అవెన్యూ కోర్టులో వాదనలు ముగిశాయి. ఈడీ దాఖలు చేసిన కౌంటరుపై కవిత తరఫు న్యాయవాదులు రిజాయిండర్ దాఖలు చేశారు. కుమారుడి పరీక్షల దృష్ట్యా మధ్యంతర బెయిల్ ఇవ్వాలని పిటిషన్‌లో పేర్కొన్నారు. కవిత తరఫున మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై సీనియర్ న్యాయవాది అభిషేక్ మనూ సింఘ్వీ కోర్టులో వాదనలు వినిపించారు. బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్షులను ప్రభావితం చేస్తారని ఈడీ తరఫు న్యాయవాది వాదనలు వినిపించారు. కవితకు వ్యతిరేకంగా చాలా ఆధారాలు ఉన్నాయి. దిల్లీ మద్యం కుంభకోణానికి కవితే ప్రణాళిక రచించారు. ఆమె తన ఫోన్ డేటాను డిలీట్ చేశారు. దర్యాప్తులో అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదు. పది ఫోన్లు ఇచ్చినా అన్నీ ఫార్మాట్ చేసే ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన తర్వాత 4 ఫోన్లను కవిత ఫార్మాట్ చేశారు. నిందితులు వందల డిజిటల్ డివైజ్‌లను ధ్వంసం చేశారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని కవిత బెదిరించారు. తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దని బెదిరించారు. ఆమె చిన్న కుమారుడు ఒంటరి కాదు. సోదరుడు, కుటుంబ సభ్యులు తోడుగా ఉన్నారు. కుమారుడి పరీక్షల కోసం మధ్యంతర బెయిల్ అడిగారు. కొన్ని పరీక్షలు ఇప్పటికే పూర్తయ్యాయి అని ఈడీ తెలిపింది. వాదనల అనంతరం రౌజ్ అవెన్యూ కోర్టు తీర్పును రిజర్వు చేసింది. సోమవారం తీర్పు వెలువరించనున్నట్టు న్యాయమూర్తి తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పిటిషన్‌పై వాదనలు వింటామని కోర్టు తెలిపింది. ఈ కేసులో ప్రధాన సూత్రధారి ఎమ్మెల్సీ కవిత అని ఆరోపించారు. కుమారుడికి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని ఒక పిటిషన్, మధ్యంతర బెయిల్‌పై ఒక పిటిషన్‌పై విదానలు వినిపిస్తున్నారు అభిషేక్ మను సింఘ్వి. బెయిల్ పిటిషన్‌పై వాదనల సందర్భంగా ఈడీ తన వాదనలు బలంగా వినిపించింది. అవినీతి కార్యకలాపాల్లో ఉన్న మహిళకు బెయిల్ ఇవ్వకూడదని ఈడీ బలంగా వాదించింది. ఒకవేళ బెయిల్ ఇస్తే ఆధారాలు, సాక్ష్యాలను ప్రభావితం చేస్తారని కోర్టుకు తెలియజేసింది. కవితకు వ్యతిరేకంగా అనేక ఆధారాలు ఉన్నాయని ఈడీ స్పష్టం చేసింది. లిక్కర్ స్కామ్‌ను ప్లాన్ చేసిందే కవిత అని ఆరోపించారు. ఫోన్ డేటా మొత్తాన్ని డిలీట్ చేశారని ఆరోపించారు. తాము అడిగిన ప్రశ్నలకు కూడా సమాధానం ఇవ్వలేదన్నారు. అప్రూవర్‌గా మారిన వ్యక్తిని తనకు వ్యతిరేకంగా సాక్ష్యం చెప్పవద్దంటూ కవిత బెదిరించారని ఆరోపించారు. అంతేకాదు.. కవితకు వ్యతిరేకంగా సేకరించిన ఆధారాలను ఈడీ తరపు న్యాయవాది జడ్జికి సమర్పించారు.

## ఫోన్ ట్యాపింగ్‌లో కెసిఆర్ కుటుంబాన్ని విచారించాలి

**హైదరాబాద్:** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్రమైన అంశమని, ఇది రాజకీయ స్వప్రయోజనాలకు వాడుకున్న కెసిఆర్‌పై చర్యలు తసీఉకోవాలని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. ఇది అషామాషీ కేసు కాదని.. కక్ష సాధింపు చర్యేనని అభిప్రాయపడ్డారు. ప్రజాస్వామ్యాన్ని హత్య చేసేలా బీఆర్ఎస్ వ్యవహరించిందని మండిపడ్డారు. పౌరుల హక్కులకు బీఆర్ఎస్ భంగం కలిగించదన్నారు. రాజకీయపరమైన లబ్ది కోసమే ఫోన్ ట్యాపింగ్ చేశారని ఆరోపించారు. దుబ్బాక, మునుగోడు బైపోల్ టైమ్ లో కూడా ట్యాపింగ్ జరిగిందని కిషన్ రెడ్డి ఆరోపించారు. పారిశ్రామికవేత్తలు, ప్రముఖుల ఫోన్లు కూడా ట్యాప్ అయ్యాయని కిషన్ రెడ్డి చెప్పారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లు ట్యాప్ చేసి డబ్బులు వసూల్ చేశారని ఆరోపించారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై ఉన్నతస్థాయి విచారణ జరగాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ ఆంశంపై మాజీ సీఎం కేసీఆర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందులోనుంచి తప్పించుకునేందుకు కేటీఆర్ ప్రయత్నం చేస్తున్నారని చెప్పారు. ఈసీ రూల్స్ ను కేసీఆర్ బ్రేక్ చేశారని ఆరోపించారు. దీనిపై ఈసీ బాధ్యత కూడా ఉందన్నారు. ఈ క్రమంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ అంశాన్ని కోర్టు కూడా సుమోటోగా స్వీకరించాలన్నారు. పార్టీ ఫిరాయింపులను కాంగ్రెస్ ఎజెండాగా పెట్టుకుందని కిషన్ రెడ్డి విమర్శించారు. ఒక పార్టీలో గెలిచి మరో పార్టీలోకి వెళ్లడం కరెక్ట్ కాదన్నారు. గెలిచిన ఎమ్మెల్యేలు దమ్ముంటే రాజీనామా చేసిన పార్టీలు మారాలన్నారు. పార్టీ ఫిరాయింపులు, ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కిషన్‌రెడ్డి మండిపడ్డారు.

తెలంగాణలో ఎన్నికల వేళ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం నాయకులను కలవరపెడుతోంది. తీగలాగితే డొంక కదిలినట్లు పోలీసుల దర్యాప్తు సాగుతోంది. ఇందులో ఎవరి ప్రమేయం ఉన్నా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజాస్వామ్యం, వ్యక్తిగత స్వేచ్ఛను బిఆర్ఎస్ ప్రభుత్వం హరించివేసిందని ఆయన ఆరోపించారు. ఇందులో కేసీఆర్, ఆయన కుటుంబసభ్యుల పాత్రపై ఉన్నతస్థాయి విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఈసీ కూడా దీన్ని సుమోటోగా స్వీకరించి, బీఆర్ఎస్ గుర్తుపై పునరాలోచించాలని విజ్ఞప్తి చేశారు. ప్రతిపక్ష నేతలకు చెందిన ఫోన్లను ఇష్టాను సారంగా ఫోన్ ట్యాంపింగ్ చేశారని ఆరోపించారు.

ఈ వ్యవహారాలను కారణం ఎవరని.. నాటి ముఖ్యమంత్రిని ప్రశ్నిస్తున్నానన్నారు. ప్రైవేట్ వ్యక్తుల ఫోన్లను సైతం ట్యాంపింగ్ చేసి బెదిరింపులకు పాల్పడినట్లు ఇప్పుడు విచారణలో బయటపడుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని పరిణామాలు కూడా తీవ్రంగా ఉంటాయన్నారు. దేశ భద్రత, సమగ్రతకు ముడిపడిన అంశమన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి లిఖిత పూర్వకమైన అనుమతి తీసుకునే ట్యాప్ చేయాలని చెప్పారు. నేషనల్ ఇంటిగ్రిటీకు సంబంధించి ఒక వ్యక్తి గురించి పూర్తి వివరాలు అందజేసి, అతను దేశ విద్రోహ శక్తులకు పాల్పడుతున్నట్లు అనుమానం ఉందని, దానికి సంబంధించిన పూర్తి వివరాలు హోం శాఖ కార్యదర్శికి పంపిన తర్వాతే ఫోన్ ట్యాపింగ్ చేయాలని తెలిపారు. కానీ వీటిని ఎక్కడా పాటించకుండా, చట్టాలను గౌరవించకుండా గత ప్రభుత్వం పాలన సాగించిందన్నారు. ఇది పూర్తిగా ప్రజాస్వామ్య విలువలకు విఘాతం కల్గించడమే అన్నారు. ఈ ఘటనపై రాష్ట్ర గవర్నర్‌ను కలిసి దర్యాప్తుకు ఆదేశించాల్సిందిగా కోరతానన్నారు. ఇందులో ఎవరు ఉన్నా కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై ఎన్నికల కమిషన్ కూడా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తానన్నారు.

## నేత కార్మికులపై కాంగ్రెస్ కక్ష

**హైదరాబాద్:** నేతన్నలపై కాంగ్రెస్ సర్కారు కక్ష కట్టిందని, ఎందుకింత కక్ష అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు.నేతన్నలు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ఆదుకోరా?... కార్మికులు రోడ్డున పడ్డా కనికరించరా?.. అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ బహిరంగ లేఖ రాశారు. ఈ సందర్భంగా గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ.. పదేళ్ల తరువాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం తెలంగాణలో ఏర్పడిందని అన్నారు. నేతన్నల బతుకులు ఆగం అయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయని, నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం అర్డర్లు అపేసిందని మండిపడ్డారు. గతంలో మాదిరిగా నేతన్నలకు చేతినిండా అర్డర్లు వేంటనే ఇవ్వాలని, బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని.. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని కోరారు. అవసరం అయితే మరింత సాయం చేయాలని సూచించారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్గతతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరమని, వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ సర్కార్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ అన్నారు. ఈ పదేండ్లలో నేతన్నలకు చేతి నిండా పని కల్పిస్తే.. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత సమైక్య రాష్ట్రంలో నాటి సంక్షోభం నెలకొందని ఆయన పేర్కొన్నారు. నేతన్నలకు ఆర్డర్లు ఆపడం సరికాదన్నారు. బీఆర్ఎస్ హయాంలో మాదిరే నేతన్నలకు చేతి నిండా పని కల్పించాలని కోరారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల ఆపిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి అని డిమాండ్ చేశారు. చేనేత మిత్రా వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని కేటీఆర్ తెలిపారు. ప్రస్తుతం అందుతున్న అన్నీ కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలి. అవసరమైతే మరింత సాయం చేసి ఆదుకోవాలన్నారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్దతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధకరం. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని కేటీఆర్ హెచ్చరించారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ రాశారు. బీఆర్ఎస్ పాలనలో పదేళ్లు పండుగలా కళకళలాడిన చేనేతరంగం.. మీ కాంగ్రెస్ రాగానే మళ్లీ సంక్షోభంలో కూరుకుపోయింది. 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ హయాంలో వస్త్ర పరిశ్రమ ఎలాంటి దుర్భర పరిస్థితుల్లో మునిగిపోయిందో.. మళ్లీ కాంగ్రెస్ వచ్చి నాగులునెలలు గడవకముందే అదే విపత్కర పరిస్థితిని ఎదుర్కొంటోంది. మీ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షపూరిత వైఖరి వల్ల గత నాలుగు నెలలుగా నేతన్నలు చేనేత పనులకు దూరం అవడంతోపాటు, పవర్ లూమ్స్ పూర్తిగా బంద్ అయ్యాయి. చేనేత కార్మికులు, పవర్ లూమ్ ఆసాములతోపాటు కార్మికులు రోడ్డున పడటంతో.. పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. మీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ముందు చూపు లేకపోవడం వల్ల వేలాది మంది నేతన్నలు, పవర్ లూమ్ కార్మికులు, వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయి. ఉపాధి కోల్పోయి ఆర్థిక ఇబ్బందులతో వారి జీవితాలు దుర్భరంగా మారుతున్నా మీ ప్రభుత్వానికి కనీస కనికరం లేదు. తమకు పని కల్పించాలని డిమాండ్ చేస్తూ కార్మిక లోకం.. ప్రతినిత్యం దీక్షలు, ధర్నాలు, నిరసనలతో.. ఏదో ఒక రూపంలో తమ ఆందోళన కొనసాగిస్తున్నప్పటికీ మీ ప్రభుత్వంలో ఏమాత్రం చలనం లేకపోవడం అత్యంత దారుణమైన విషయం. ఆదుకోవాల్సిన అధికార పార్టీ నేతలే కార్మికులను అవమానించేలా మాట్లాడటం.. వారి మనోస్థయిర్యాన్ని మరింత దెబ్బతీస్తోంది. ఇటీవల కాంగ్రెస్ నేత కేకే మహేందర్ రెడ్డి వ్యాఖ్యలు చేయడం ప్రతి కార్మికుని గుండెను గాయపరిచింది. ఈ క్రమంలోనే ఆర్థిక ఇబ్బందులతో సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తడుక శ్రీనివాస్ అనే నేత కార్మికుడు ఉరి వేసుకుని తనువు చాలించాడు. ఇది ఆత్మహత్య కాదు.. ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన హత్యగానే నేతన్నలు భావిస్తున్నారు. నేతన్నలపైనా కాంగ్రెస్ కున్న చిన్న చూపు ఈ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది. కొత్తగా ప్రభుత్వంలోకి వచ్చిన మీకు ఒక్క సారి గతం గురించి వివరించే ప్రయత్నం చేస్తున్నాను. సరిగ్గా ఇవే పరిస్థితులు సమైక్యరాష్ట్రంలో నెలకొని ఉండేవి. తెలంగాణ సాధించాక పాలనా పగ్గాలు చేపట్టిన కేసిఆర్ గారు తెలంగాణలో నేతన్నలను, వస్త్ర పరిశ్రమకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి, సంక్షోభం నుంచి గ్టటెక్కించడానికి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నారు. చిక్కిశల్యమైన ఈ పరిశ్రమను ఆదుకోవడానికి స్వయంగా వస్త్ర పరిశ్రమ పెద్దలను పిలిపించి ఒక రోజంతా అధికారులతో కలిసి అప్పటి సీఎం కేసిఆర్ గారు సమీక్ష నిర్వహించారు. నేతన్నల వేతనాలను, కూలీలను రెట్టింపు అయ్యేలా, ప్రతి కార్మికుడు నెలకు 15 నుంచి 20 వేలు సంపాదించుకుని గౌరవప్రదంగా జీవించేందుకు పటిష్టమైన కార్యాచరణను రూపొందించారు. అనేక వినూత్నమైన సంక్షేమ కార్యక్రమాలు తీసుకువచ్చారు. చేనేత మిత్రా, నేతన్నకు చేయూత వంటి కార్యక్రమాలు ప్రారంభించాము. వీటి కోసం భారీ ఎత్తున గత 60 ఏండ్లలో ఎప్పుడు లేనంత బ్జడెట్ కేటాయించాము. గతంలో ఇతర రాష్ట్రాలనుంచి సరఫరా అయ్యే, రాజీవ్ విద్యా మిషన్, సర్వశిక్ష అభియాన్ కార్యక్రమాల ఆర్డర్లను రాష్ట్రంలోని నేతన్నలకు ఇచ్చి, చేతి నిండా పని కల్పించింది నాటి ప్రభుత్వం. దీంతో అప్పటిదాకా ఉపాధి లేక అల్లాడిన కార్మికులకు పని లభించింది. సంప్రదాయంగా వస్తున్న వృత్తిని కొనసాగిస్తూనే పోటీ ప్రపంచాన్ని తట్టుకునేలా వారిని తీర్చిదిద్దేందుకు కూడా ప్రభుత్వం తోడ్పాటునందించింది.

## మరో రెండు స్థానాల్లో అభ్యర్థుల ప్రకటన

అమరావతి: ఎన్నికలు దగ్గరపడుతుంటంతో జనసేన అధినేత పవన్ కల్యాణ్ కొన్ఇన స్థానాల్లో మార్పులు చేర్పులు చేపట్టారు. తాజాగా తన పార్టీ నుంచి పోటీ చేయనున్న మరో ఇద్దరు అభ్యర్థుల పేర్లను ఖరారు చేశారు. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన అభ్యర్థిగా మండలి బుద్ధప్రసాద్ పేరును ప్రకటించారు. అలాగే రైల్వే కోడూరు అభ్యర్థిగా అరవ శ్రీధర్‌ను ఎంపిక చేశారు. వీరిద్ది ఎంపికపై పార్టీ నేతలతో చర్చించి నిర్ణయం తీసుకున్నారు. వీరి ఎంపికను ధృవీకరిస్తూ జనసేన అధికారిక ప్రకటన విడుదల చేసింది. అయితే, రైల్వే కోడూరు స్థానానికి ఇప్పటికే యనమల భాస్కరరావు పేరును ప్రకటించారు. ఈయన అభ్యర్థిత్వంపై సర్వే నిర్వహించగా.. వ్యతిరేక ఫలితాలు వచ్చాయి. దాంతో అభ్యర్థి పేరును మార్చేశారు. భాస్కరరావు స్థానంలో అరవ శ్రీధర్‌ను ఎంచుకున్నారు. కాగా, మిగిలిపోయిన పాలకొండ అసెంబ్లీ స్థానానికి ఒకటి రెండు రోజుల్లో అభ్యర్థిని ప్రకటించే అవకాశం ఉందని జనసేన నాయకులు చెబుతున్నారు. అభ్యర్థిపై పార్టీ శ్రేణుల అభిప్రాయాలను సేకరిస్తున్నారని, దాదాపు ఒక నిర్ణయానికి వచ్చేశారని అంటున్నారు. వీలైనంత త్వరగా పాలకొండ అభ్యర్థిని ప్రకటించేందుకు పార్టీ చీఫ్ సిద్ధంగా ఉన్నట్లు నేతలు చెబుతున్నారు. జనసేన, బీజేపీ, టీడీపీ పొత్తులో భాగంగా ఏపీలో 21 అసెంబ్లీ స్థానాల్లో జనసేన పార్టీ పోటీ చేస్తున్న విషయం తెలిసిందే. ఒక్క స్థానానికి మినహా మిగిలిన అన్ని స్థానాలకు అభ్యర్థులను జనసేన ప్రకటించింది.

## రాజ్యసభ సభ్యురాలిగా సోనియా ప్రమాణం

అభినందించిన ఖర్గే తదిరు నేతలు

**న్యూఢిల్లీ:** రాజ్యసభ సభ్యురాలిగా సోనియా గాందీ ప్రమాణం చేశారు. ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌కడ ప్రమాణం చేయించారు. ఇన్నాళ్లు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న కాంగ్రెస్ సీనియర్ నేత, మాజీ అధ్యక్షురాలు సోనియా గాంధీ ఈ సారి లోక్‌సభ ఎన్నికల పోటీ నుంచి తప్పుకున్నారు. వయసు రీత్యా ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆ తరవాత ఆమెని కాంగ్రెస్ పార్టీ రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎంపిక చేసింది. 77 ఏళ్ల వయసులో లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం కష్టమని భావించిన ఆమె ఈ నిర్ణయం తీసుకున్నారు. యూపీలోని రాయ్‌బరేలీ నుంచి లోక్‌సభ ఎంపీగా ఐదుసార్లు ప్రాతినిధ్యం వహించారు. కాంగ్రెస్‌కి ఈ నియోజకవర్గం కంచుకోటలాంటిది. అయితే...ఈ సారి ఇక్కడ ఎవరిని బరిలోకి దింపాలన్న తర్జనభర్జన కొనసాగుతోంది. కాంగ్రెస్‌కి సొంతమైన ఈ నియోజకవర్గంలో ఎలాగైనా గెలిచి తీరాలన్న పట్టుదలతో ఉంది బీజేపీ. లోక్‌సభ ఎన్నికల్లో యూపీలో కాంగ్రెస్‌కి వచ్చిన ఒకే ఒక సీటు రాయ్‌బరేలి మాత్రమే. ఇప్పుడు అది కూడా దక్కకుండా పోతుందేమోనన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సోనియా ప్రమాణ స్వీకారంపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు. ఆమె కొత్త ప్రయాణం సాఫీగా సాగిపోవాలని కోరుకుంటున్నట్టు వెల్లడించారు. పార్టీ పార్లమెంటరీ వ్యవహారాల గురించి ఆమె విలువైన సలహాలు ఇస్తారని విశ్వసిస్తున్నట్టు తెలిపారు. లోక్‌సభ సభ్యురాలిగా దాదాపు 25 ఏళ్ల పాటు సేవలందించినట్టు గుర్తు చేశారు.

## చంద్రబాబు కుట్రలు ప్రజలు గ్రహించారు

**అమరావతి:** చంద్రబాబు, పవన్, లోకేష్ రెండేళ్లుగా వాలంటీర్లపై నీచమైన ఆరోపణలు చేస్తున్నారని వైసిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. ఏపీలో జరుగుతున్న పెన్షన్ రాజకీయాలపై సజ్జల రామకృష్ణారెడ్డి తీవ్రంగా స్పందించారు. విజయవాడలో మీడియా సమావేశంలో టీడీపీ నేతలు చేస్తున్న అవాస్తవాలపై మండిపడ్డారు. సంక్షేమ పథకాల పంపిణీలో అవినీతి లేకుండా ఉండాలని సీఎం జగన్ వాలంటీర్ వ్యవస్థను తీసుకొచ్చారని వివరించారు. వైసీపీ కోసం వాలంటీర్లను తీసుకొచ్చారని తప్పుడు ప్రచారం చేశారని మండిపడ్డారు. అవ్వాతాతలకు వాలంటీర్ల ద్వారా నేరుగా పెన్షన్లు అందకుండా చేయాలనే.. చంద్రబాబు నేరుగా కాకుండా నిమ్మగడ్డ రమేష్ ఏర్పాటు చేసుకున్న సిటిజన్ ఫర్ డెమోక్రసీ సంస్థ ద్వారా ఫిర్యాదు చేయించారన్నారు. తన మీదకు వస్తుందనే భయంతో డబ్బులు లేక పెన్షన్లు వాయిదా వేశారని దుష్ప్రచారం చేశారు. అంతేకాకుండా టీడీపీ అధికారంలోకి వస్తే రూ.3 వేలు ఉన్న పెన్షన్‌ను రూ. 4 వేలు ఇస్తామని తప్పుడు హామీ ఇస్తున్నారని ఆరోపించారు.చంద్రబాబు అధికారంలోకి వస్తే ఎలా ఉంటుందో రెండు రోజుల్లో ప్రజలకు తెలిసిందని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు. పింఛన్ల పంపిణీకి వాలంటీర్ల విషయంలో ఎన్నికల కమిషన్ పై టీడీపీ నేతలు వత్తిడి తీసుకు వచ్చారని ఆరోపించారు. మార్చి 31వ తేదీ ఆర్థిక సంవత్సరం చివరి రోజు కాబట్టి ఏప్రిల్ ఒకటోతేదీన బ్యాంకుల నుంచి డబ్బులు తీసుకునేందుకు కొంత ఆలస్యమయిందని, అయితే దీనిపై ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. ఖజానాలో డబ్బులు లేవంటూ టీడీపీ నేతలు తప్పుడు ప్రచారానికి దిగారన్నారు. వాలంటీర్ల వ్యవస్థను పక్కన పెట్టడం వల్ల ప్రజలు ఎంత ఇబ్బంది పడుతున్నారో తెలుసుకుని చేసిన తప్పును సరిదిద్దుకేనే పనిలో టీడీపీ నేతలు పడ్డారన్నారు. జన్మభూమి కమిటీల మాదిరి కాదని, వాలంటీర్ల వ్యవస్థ ప్రజలకు సేవ చేసేందుకు ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. ప్రజల్లో మంచి పేరు వచ్చిందన్నారు. పింఛన్ల పంపిణీ విషయంలో ఏం జరిగిందన్నది ప్రజలకు తెలియదా? అని ఆయన ప్రశ్నించారు. ఉద్యోగాలు ఇవ్వలేదన్న వారే సచివాలయ సిబ్బంది చేత పంపిణీ చేయించవచ్చు కదా? అని ప్రశ్నిస్తున్నారన్నారు. అడ్డం గొట్టింది చంద్రబాబు అన్న సంగతి అందరికీ తెలుసునని, అది ప్రజలకు కూడా అర్థమయిందన్నారు.చంద్రబాబు కుట్రలను ప్రజలు అర్థం చేసుకున్నారు. కూటమి పార్టీలన్నీ అధికారులపై ఒత్తిడి తెస్తున్నాయి. టీడీపీ , జనసేన, బీజేపీ కక్ష పూరితంగా వ్యవహరిస్తోంది. ఈసీపై ఒత్తిడి తేవడంతో అధికారుల బదిలీ జరుగుతోంది. చంద్రబాబు, పురందేశ్వరి ఫెయిల్యూర్ నేతలు అంటూ సజ్జల మండిపడ్డారు. చంద్రబాబుకు సమాజం లో ఉండే అర్హత లేదని విమర్శించారు. అవసాన దశలో ఉన్న పార్టీకి అధ్యక్షుడు చంద్రబాబు అని ఎద్దేవా చేశారు. ఇప్పటివరకూ 60 శాతం పెన్షన్లు పంపిణీ జరిగిందని వెల్లడించారు. చంద్రబాబు ఎంత సంజాయిషీ ఇచ్చినా జనం నమ్మే పరిస్థితి లేదని చెప్పారు.

# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం మరో కీలక మలుపు

**హైదరాబాద్:** మాజీ డీసీపీ రాధ కిషన్ రావు పోలీస్ కస్టడీపై కోర్టు అనుమతితో ఆయనను తిరిగి కస్టడీలోకి తీసుకున్నామని చెప్పారు. 10 తేదీ వరకు టాస్క్ ఫోర్స్ రాధా కిషన్ రావును విచారిస్తుందని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. ఈ కేసులో ఆయన నుంచి చాలా విషయాలు తెలుసుకోవాల్సిన అవసరం ఉందని డీసీపీ తెలిపారు. ఎస్ఐబీలో హార్డ్ డిస్క్‌ల ధ్వంసం కేసులో కుట్రధారుడిగా రాధాకిషన్ రావు ఉన్నారని చెప్పారు. ఈ కేసులో కొంతమంది ప్రముఖుల ప్రొఫైళ్లను అనధికారకంగా తయారుచేసి అక్రమాలకు పాల్పడ్డారని చెప్పారు.ఒక రాజకీయ పార్టీకి అనుకూలంగా వ్యవహరించి పలువురి ప్రొఫైల్లని రాధాకిషన్ రావు తయారు చేశాడని వెస్ట్‌జోన్ డీసీపీ వెల్లడించారు. ఆయన బెదిరింపులకు పాల్పడి ఒక పార్టీకి డబ్బులు చేరే విధంగా చేశాడన్నారు. కాంగ్రెస్‌కి అనుకూలంగా ఫలితాలు రావడంతో హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేయించాడన్నారు. ఎస్ఐబీలోని హార్డ్ డిస్క్‌లను ధ్వంసం చేసిన ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావుకి రాధాకృష్ణ సహకరించాడని చెప్పారు. పలువురి ప్రొఫైల్స్‌కు సంబంధించిన వ్యవహారాలను బయటకు రాకుండా ఉండటానికి ఆధారాలను ధ్వంసం చేశారని వెస్ట్ జోన్ డీసీపీ తెలిపారు. కాగా.. ఎమ్మెల్యేల కొనుగోలు కేసులోమాజీ డీసీపీ రాధ కిషన్ రావు పాత్ర ఉన్నట్లు విచారణలో తేలింది. ఫాంహౌస్ ఎపిసోడ్ పూర్తిగా ఫోన్ ట్యాపింగ్ వల్లే జరిగినట్లు హైదరాబాద్ పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఫాంహౌస్‌లో ఆపరేషన్ కంటే ముందు రాధ కిషన్ రావు 74 డివైసులను ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఆయన నేతృత్వంలోనే ఎమ్మెల్యేల కొనుగోలు ఎపిసోడ్ నడిచినట్లు తెలుస్తోంది. ఈ వ్యవహారం రాధ కిషన్ రావు పరిధిలో లేకపోయినా గత కేసీఆర్ ప్రభుత్వం ఆయన కనుసన్నల్లోనే నడిపించినట్లు తెలుస్తోంది. నంద కుమార్ ఫోన్ ట్యాపింగ్ చేసి ఫాంహౌస్ ఎపిసోడ్‌కు రాధ కిషన్ రావు స్కెచ్ వేసినట్లు సమాచారం. ఈ కేసులో భాగంగానే సీసీటీవీ కెమెరాలను ఐటీ ఇన్‌స్పెక్టర్ జూపల్లి రమేష్ రావు మానిటరింగ్ చేసినట్లు తెలుస్తోంది. రాధ కిషన్ రావుని కస్టడీకి అనుమతిస్తే మొదట ఫాంహౌస్ కేసుపై హైదరాబాద్ పోలీసులు విచారించే అవకాశాలు ఉన్నాయి. సీసీటీవీ కెమెరాలు, స్పై కెమెరాలు, వాయిస్ రికార్డర్లు, మొబైల్ ఫోన్లు, ఎలక్ట్రానిక్ డివైస్‌ను రాధ కిషన్ రావు ఏర్పాటు చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మునుగోడు ఉపఎన్నికల హడావుడిలో ఉన్న సమయంలో హైదరాబాద్ లో నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో సంప్రదింపులకు సంబంధించి వ్యక్తులను అరెస్టు చేసిన కేసులో సంచలన విషయం వెలుగు చూసింది. ఈ కేసుకు మూలం ఫోన్ ట్యాపింగేనని కస్టడీలో ఉన్న మాజీ డీసీపీ రాధాకిషన్ రావు చెప్పినట్లుగా తెలుస్తోంది. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ డీఎస్పీ ప్రణీత్ రావు రావు గువ్వల బాలరాజు, రోహిత్ రెడ్డి, రేగా కాంతారావు, బీరం హర్షవర్ధన్ రెడ్డిల ఫోన్లు ట్యాప్ చేశారు. వారు బీజేపీ తో సంప్రదింపులు జరుపుతున్నట్లుగా తెలియగానే.. ప్రణీత్ రావు ప్రభుత్వ పెద్దలకు తెలియచేసినట్లుగా తెలుస్తోంది. ఆ తర్వాత రాధాకిషన్ రావుతో కలిసి స్పెషల్ ఆపరేషన్ కు ప్లాన్ చేశారని భావిస్తున్నారు. నందకుమార్ తో పాటు స్వామిజీని .. అప్పటి తాండూరు ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి ఫామ్ హౌస్ కు పిలిపించారు. అంతకు ముందే ఎమ్మెల్యేలతో బీఆర్ఎస్ హైకమాండ్ ఈ అంశంపై మాట్లాడింది.

# ఎక్కువ వడ్డీతో స్పెషల్ స్కీమ్స్.. తక్కువ వడ్డీకే లోన్లు..

ఆర్థిక సంవత్సరం ముగుస్తోంది. 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఆఖరి తేదీ ఈ మార్చి 31. ఏప్రిల్ 1 న 2024-25 ఆర్థిక సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నామన్నమాట. అయితే కొత్త ఆర్థిక సంవత్సరానికి ముందు ఈ 31లోగా చేయాల్సిన కొన్ని పనులు ఉన్నాయి. డెడ్‌లైన్స్ ముగుస్తున్నాయి. వీటిల్లో పన్ను ఆదా ఎంపికలు, ఎక్కువ వడ్డీ ఇచ్చే, తక్కువ వడ్డీతో లోన్లు వంటివి ఉన్నాయి. మరో 4 రోజుల్లో కొత్త ఆర్థిక సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నాం. ఈ క్రమంలో ఆర్థిక సంబంధిత ఎన్నో విషయాల్లో మార్పులు జరుగుతుంటాయి. కొత్త కొత్త రూల్స్ అమల్లోకి వస్తుంటాయి. కొన్ని స్కీమ్స్ గడువులు ముగుస్తుంటాయి. పన్నుకు సంబంధించి కీలక విషయాలకు డెడ్‌లైన్స్ ఈ ఆర్థిక సంవత్సరంతో ముగిసేవి ఉంటాయి. ముఖ్యంగా ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు.. పన్ను తగ్గించుకునేందుకు కొన్ని ఆప్షన్లు ఉంటాయి. కొన్ని పెట్టుబడులతో ఆదాయపు పన్ను చట్టం సెక్షన్ 80 నుంచి గరిష్టంగా ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 1.50 లక్షల వరకు పన్ను తగ్గించుకొని.. మినహాయింపు ప్రయోజనాలు పొందే అవకాశం ఉంటుంది. అయితే ముఖ్యంగా ఈ మదింపు సంవత్సరం పన్ను తగ్గించుకోవాలంటే.. పెట్టుబడులు పెట్టేందుకు ఆఖరి తేదీ మార్చి 31. ఆలోపు టాక్స్ బెనిఫిట్ ఉన్న స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేయడం మర్చిపోవద్దు.




పన్ను తగ్గించుకోవాలంటే.. కొత్త పన్ను విధానం వర్తించదు. పాత పన్ను విధానం ఎంచుకున్న వారికే ఇది వర్తిస్తుందని చెప్పొచ్చు. అయితే ఇప్పుడు కొత్త పన్ను విధానం డీఫాల్ట్‌గా ఉంది. అవసరం అనుకుంటే.. పాత విధానానికి కూడా మార్చుకోవచ్చు. టాక్స్ సేవింగ్ ఇన్వెస్ట్‌మెంట్లలో ముఖ్యంగా నేషనల్ పెన్షన్ సిస్టమ్‌తో గరిష్టంగా రూ. 2 లక్షల వరకు టాక్స్ బెనిఫిట్ పొందొచ్చు. ఈక్విటీ లింక్డ్ సేవింగ్ స్కీమ్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, సీనియర్ సిటిజెన్ సేవింగ్స్ స్కీమ్, యులిప్ (యూనిట్ లింక్డ్ ఇన్సూరెన్స్ ప్లాన్), టాక్స్ సేవింగ్ ఫిక్స్‌డ్ డిపాజిట్లు (ఐదేళ్ల ఎఫ్‌డీ), సుకన్య సమృద్ధి యోజన వంటివి ఉన్నాయి.

**ఎస్‌బీఐ అమృత్ కలశ్..**

తన కస్టమర్ల కోసం తీసుకొచ్చిన స్పెషల్ ఫిక్స్‌డ్ డిపాజిట్ పథకం ఎస్‌బీఐ అమృత్ కలశ్. ఇది 400 రోజుల టెన్యూర్‌తో వస్తుంది. దీంట్లో ఇతర రెగ్యులర్ డిపాజిట్ల కంటే ఎక్కువ వడ్డీ ఆఫర్ చేస్తోంది. రెగ్యులర్ సిటిజెన్లకు 7.10 శాతం, సీనియర్ సిటిజెన్లకు 7.60 శాతం వడ్డీ అందిస్తోంది. దీంట్లో చేరేందుకు ఆఖరి తేదీ 2024, మార్చి 31.

**హెూం లోన్లపై డిస్కౌంట్..**

ఎస్‌బీఐ కస్టమర్లకు స్పెషల్ క్యాంపెయిన్‌లో భాగంగా హెూం లోన్లపై వడ్డీ డిస్కౌంట్ ఇస్తోంది. ఇది కూడా మార్చి 31 వరకు మాత్రమే. ఈ ఏడాది జనవరి 1న దీనిని తీసుకురాగా.. మంచి క్రెడిట్ స్కోరు ఉన్న వారికి హెూం లోన్ వడ్డీ రేట్లలో 65 నుంచి 75 బేసిస్ పాయింట్ల వరకు రాయితీ తీసుకొచ్చింది. ఇంకా ప్రాసెసింగ్ ఫీజుల్లో కూడా కోత విధించడం లేదా రాయితీ ఇవ్వడం చేస్తోంది.

మరోవైపు ఆధార్ కార్డులో డాక్యుమెంట్ ఉచితంగా అప్డేట్ చేసేందుకు గడువు కూడా మార్చి 14 వరకే ఉండగా.. దీనిని మరో 3 నెలలు అంటే జూన్ 14 వరకు పొడిగించింది. దీని కింద ఐడీ ప్రూఫ్, అడ్రస్ ప్రూఫ్ అప్లోడ్ చేసి.. ఆధార్ కార్డులో ఏదైనా అప్డేట్ చేసుకునేందుకు వీలుంటుంది. దీనిని మై ఆధార్ వెబ్‌సైట్‌లో ఇంటి దగ్గర కూర్చొనే ఆన్‌లైన్ ద్వారా చేసుకోవచ్చు. కొన్ని అప్‌డేట్స్ కోసం మాత్రం ఆధార్ కేంద్రాలకు కచ్చితంగా వెళ్లాల్సిందే.

# మార్చి 31 కాదు.. 28నే లాస్ట్ డేట్.. ఎందుకంటే?

ఆదాయపు పన్ను మినహాయింపులు పొందేందుకు వివిధ రకాల పెట్టుబడి మార్గాలు ఉన్నాయి. సెక్షన్ 80సీ పరిధిలోకి వచ్చే ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్స్ ఫండ్స్‌లో పెట్టుబడి పెడుతుంటారు. అయితే, ఇందుకు గడువు మార్చి 31గా చాలా మంది భావిస్తుంటారు. కానీ, ఈసారి మార్చి 28వ తేదీనే గడువు ముగుస్తోంది.

పన్ను చెల్లింపుదారులు ఈఎల్ఎస్ఎస్ మ్యూచువల్ ఫండ్ స్కీమ్‌లో రెండు రకాలుగా పెట్టుబడి పెట్టవచ్చు. మొబైల్ యాప్స్ లేదా ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా పెట్టుబడి పెట్టేందుకు అవకాశం ఉంది. ఇలా యాప్స్ లేదా ఇంటర్నెట్ బ్యాకింగ్ ద్వారా పెట్టుబడి పెట్టినప్పుడు వారి బ్యాంకు ఖాతా నుంచి డబ్బులు ఇన్‌స్టాంట్ గా మ్యూచువల్ ఫండ్ హౌస్ బ్యాంక్ ఖాతాకు బదిలీ అవుతాయి. అందుకు బ్యాంకులు ఆ రోజున తెరిచి ఉండాలి. ఈ నెల మార్చి 30, 2024న ఐదో శనివారం అయినప్పటికీ బ్యాంకులు తెరిచే ఉంటాయి. అయితే, ఫైనాన్షియల్ ఇయర్ ఎండ్ ట్రాన్సాక్షన్లు మాత్రమే నిర్వహిస్తాయి. అలాగే మార్చి 29, 2024 రోజున శుక్రవారం గుడ్‌ఫ్రైడే సందర్భంగా బ్యాంకులు మూసి ఉంటాయి. ఈ క్రమంలో స్టాక్ మార్కెట్లు సైతం ఈ శుక్ర, శని, ఆది వారాల్లో మూసి ఉంటాయి. స్టాక్ మార్కెట్లు మూసి ఉన్న క్రమంలో మ్యూచువల్ ఫండ్ హౌస్ లు సైతం ఈ మూడు రోజులు మూసి ఉండనున్నాయి. ఈ క్రమంలో ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ మ్యూచువల్ ఫండ్స్ లో ఆయా మూడు రోజుల్లో పెట్టుబడులు పెట్టడం కుదరదు. మళ్లీ స్టాక్ మార్కెట్లు ఏప్రిల్ 1, 2024న తెరుచుకుంటాయి. ఆ రోజున చేసే పెట్టుబడులు ఈ ఆర్థిక ఏడాది 2023-24కు సంబంధించి సెక్షన్ 80సీ పరిధిలోకి రావు. అందుకే ఈఎల్ఎస్ఎస్ మ్యూచువల్ ఫండ్స్ లో పెట్టుబడి పెట్టాలనుకునే వారు మార్చి 28, 2024 లోపే ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అప్పుడే అవి ఈ ఆర్థిక ఏడాది పరిధిలోకి వస్తాయి. పన్ను ఆదా పెట్టుబడుల కోసం ఈక్విటీ లింక్డ్ సేవింగ్స్ స్కీమ్ ఎంచుకునే పన్ను చెల్లింపుదారులకు గడువు మార్చి 28, 2024 అని గుర్తుంచుకోవాలి. ఈ తేదీ లోపు చేసిన పెట్టుబడులు మాత్రమే ఈ ఏడాదికి వర్తిస్తాయి.



సెక్యూరిటీస్ ఎక్స్ఛేంజ్ బోర్డ్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం.. మ్యూచువల్ ఫండ్ హౌస్ బ్యాంక్ ఖాతాలోకి పెట్టుబడి డబ్బులు జమ అయిన తర్వాతా ఆ ట్రాన్సాక్షన్ పూర్తయినట్లు లెక్కలోకి వస్తుంది. నిర్దిష్ట రోజు ఎన్ఏవీకి అర్హత పొందడానికి పెట్టుబడిదారు చెల్లుబాటు అయ్యే కొనుగోలు లేదా రిడెంప్షన్ అభ్యర్థనను సమర్పించాల్సిన కట్ ఆఫ్ టైమ్ ఉంటుంది.

# గ్రాముకు అప్పుడెంత.. ఇప్పుడెంత.. రిటర్న్స్ ఎంత?

కేంద్ర ప్రభుత్వం తరఫున ప్రతి ఏటా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా దాదాపు ప్రతి త్రైమాసికంలోనూ గోల్డ్ బాండ్లను జారీ చేస్తుంటుందన్న సంగతి తెలిసిందే. అయితే వీటి కాలపరిమితి 8 సంవత్సరాలు కాగా.. ఇప్పుడు 2016 సంవత్సరం నాటి గోల్డ్ బాండ్లుక మెచ్యూరిటీ వస్తోంది. ఇక గ్రాము ధర అప్పుడు ఎంత ఉంది.. ఇప్పుడు ఎంతకు చేరింది.. రిటర్న్స్ ఎలా ఉన్నాయనేది తెలుసుకుందాం.



బంగారంపై ఇన్వెస్ట్ చేసేందుకు అందుబాటులో ఉన్న మార్గం సావరిన్ గోల్డ్ బాండ్లు అని చెప్పొచ్చు. దీంట్లో భాగంగా గోల్డ్‌ను ఆన్‌లైన్‌లోనే కొనుగోలు చేసి.. ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. కనీసం గ్రాము నుంచి కూడా కొనుగొలు చేయొచ్చు. కేంద్ర ప్రభుత్వం గ్యారెంటీగా ఉంటుంది. ప్రభుత్వం తరఫున ఆర్బీఐ ఈ బాండ్లు విక్రయిస్తుంటుంది. ఇక దీనిపై ప్రతి ఏటా నిర్దిష్ట వడ్డీ కూడా ఉంటుంది. ప్రస్తుతం గోల్డ్ బాండ్లపై 2.50 శాతం వార్షిక వడ్డీ రేటు ఉంది. ఇంకా బంగారం ధర పెరిగితే దానిని బట్టి రిటర్న్స్ పెరుగుతుంటాయని చెప్పొచ్చు. బ్యాంకులు, పోస్టాఫీసులు, స్టాక్ ఎక్స్ఛేంజీల ద్వారా పసిడి బాండ్లు కొనుగోలు చేసేందుకు వీలుంటుంది. ట్రస్టులు, యూనివర్సిటీలు ఎక్కువ గోల్డ్ బాండ్ యూనిట్లు కొనుగోలు చేయొచ్చు. ఇండియన్ బులియన్ జువెల్లర్స్ అసోసియేషన్ గోల్డ్ బాండ్ ధరల్ని నిర్ణయిస్తుంటుంది.

దాదాపు ప్రతి సంవత్సరం ప్రతి త్రైమాసికంలోనూ ఒకసారి గోల్డ్ బాండ్లను కేంద్రం నోటిఫై చేస్తుంటుంది. ఇక అప్పుడు 3-4 రోజుల సమయం ఉంటుంది. ఆ సమయంలో బాండ్లను కొనుగోలు చేసి.. 8 ఏళ్లు అలాగే ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అప్పుడున్న ధరకు.. వడ్డీ కలిపి.. బంగారం ధర పెరిగితే దానిని బట్టి రిడెంప్షన్ ధరల్ని నిర్ణయిస్తారు. ఇక ఇప్పుడు 2016-17 సమయంలో జారీ చేసిన గోల్డ్ బాండ్ల గడువు ముగిసింది. ఈ నేపథ్యంలో ఇప్పటికే రెండింటి.. తుది ధరను ఆర్బీఐ ప్రకటించింది. వాటి వివరాలు చూద్దాం.

%2016 సంవత్సరంలో సిరీస్-గోల్డ్ బాండ్ల మెచ్యూరిటీ 2024, ఫిబ్రవరి 8తో వచ్చింది. ఇష్యూ ధర 2016లో ఇది గ్రాముకు రూ. 2600 గా ఉండగా.. ఇటీవల రిడెంప్షన్ ధరను గ్రాముకు రూ. 6271 చొప్పున చెల్లించింది. ఇంకా వడ్డీ అదనం. ఇక్కడ దాదాపు 140 శాతానికిపైగా రిటర్న్స్ సహా.. వడ్డీ అదనంగా వచ్చిందని చెప్పొచ్చు.

2016 సంవత్సరం రెండో సిరీస్ గోల్డ్ బాండ్ల మెచ్యూరిటీ తేదీ 2024, మార్చి 28గా నిర్ణయించింది ఆర్బీఐ. ఇక దీని ఇష్యూ ధర రూ. 2916 కాగా.. ఫైనల్ రిడెంప్షన్ ధరను రూ. 6601 గా నిర్ణయించింది. ఇక్కడ కూడా దాదాపు 120 శాతానికిపైగా రిటర్న్స్ రాగా.. వడ్డీ అదనంగా వస్తుందని చెప్పొచ్చు. 2016-17 సిరీస్- 1 గోల్డ్ బాండ్ల ఇష్యూ ధర అప్పట్లో గ్రాముకు రూ. 3119 గా ఉండగా.. 2016, ఆగస్ట్ 5న దీనిని ఇష్యూ చేసింది. ఇక దీని ఫైనల్ రిడెంప్షన్ 2024, ఆగస్ట్ మొదటి వారంలో ఉంటుంది. దీనిపై వార్షిక వడ్డీ రేటు 2.75 శాతంగా ఉంది. ఇక ప్రస్తుతం బంగారం ధరలు తులానికి రూ.66 వేల పైనే ఉన్న నేపథ్యంలో.. ఇక్కడ కూడా 100 శాతానికిపైగానే రిటర్న్స్ అందుకునే అవకాశాలు ఉన్నాయి.

**అప్పుడు 3-4 రోజుల సమయం ఉంటుంది. ఆ సమయంలో బాండ్లను కొనుగోలు చేసి.. 8 ఏళ్లు అలాగే ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అప్పుడున్న ధరకు.. వడ్డీ కలిపి.. బంగారం ధర పెరిగితే దానిని బట్టి రిడెంప్షన్ ధరల్ని నిర్ణయిస్తారు. ఇక ఇప్పుడు 2016-17 సమయంలో జారీ చేసిన గోల్డ్ బాండ్ల గడువు ముగిసింది.**

సావరిన్ గోల్డ్ బాండ్లు 2016-17 సిరీస్ -2 2016, సెప్టెంబర్ 30న వచ్చింది. అప్పుడు గోల్డ్ బాండ్ ఇష్యూ ధర గ్రాముకు రూ. 3150 గా ఉండగా.. వడ్డీ రేటు 2.75 శాతంగా ఉంది. ఇప్పుడు 2024, సెప్టెంబర్ ఆఖరి వారంలో గడువు ముగుస్తుంది. ఇక్కడ కూడా బంగారం ధరలు దాదాపు రెట్టింపు కాగా.. రిటర్న్స్ 100 శాతానికిపైగానే రానున్నాయి.

2016-17 మూడో విడత గోల్డ్ బాండ్లు 2016, నవంబర్ 17న రాగా.. అప్పుడు గ్రాము ధర రూ. 3007గా ఉంది. ఇది ఇప్పుడు రిడెంప్షన్ 2024, నవంబర్ 17 సమయంలో ఉండనుంది. ఇక్కడ వడ్డీ 2.50 శాతంగా ఉండగా.. 100 శాతానికిపైగానే రిటర్న్స్ వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

# వందల కోట్ల ఆస్తుల గుట్టు దాచి.. కొడుకుని సామాన్యుడిలా పెంచిన కోటీశ్వరుడు!

దేశంలో ప్రముఖ వ్యాపార సంస్థల్లో ఒకటి. బ్యాంకు బ్యాలెన్సులు, కోట్లాది విలువైన స్థిరాస్థులు.. కానీ, వీటి గురించి తన కుమారుడికి 20 ఏళ్ల వచ్చే వరకూ తెలియజేయలేదు ఆయన. కొడుకు సామాన్యుడిలా పెరిగి.. కష్టం విలువను తెలుసుకోవాలని ఆలోచించాడు. ఓ చిన్న ఇంట్లో ఉంటూ సంస్థ అప్పుల్లో ఉందని అబద్దాలు చెప్పి.. కుమారుడికి బాధ్యతలను నేర్పాడు. ధనవంతులు తమ పిల్లల్ని డబ్బుల్లో ఎత్తి ముంచి... కాలు కింద పెట్టకుండా చూసుకుంటారు. కానీ, అందుకు విరుద్ధంగా చేశారు ఆయన తమకు వందల కోట్ల రూపాయల ఆస్తులు ఉన్న విషయం దాచిపెట్టి.. కొడుకును సామాన్యుడిలా పెంచాడు ఓ తండ్రి.

కొడుక్కి 20 ఏళ్ల వరకూ ఆ రహస్యాన్ని దాచిపెట్టి.. ఇటీవలే సంపద గురించి కొడుక్కి తెలియజేశాడు. ఆయనే చైనాకు చెందిన మాలా ప్రిన్స్ బ్రాండ్ వ్యవస్థాపకుడు జాంగ్ యుడాంగ్. రూ. 690 కోట్ల వార్షిక టర్నోవర్ కలిగిన మాలా ప్రిన్స్.. చైనాలో ప్రముఖ వ్యాపార సంస్థల్లో ఒకటి. ఇటీవల జాంగ్ యుడాంగ్ కుమారుడు జాంగ్ జిలాంగ్ మీడియాతో మాట్లాడుతూ.. విస్తుగొలిపే విషయాలను వెల్లడించారు. తమ కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి 20 ఏళ్ల వచ్చే వరకూ తనకు తండ్రి అబద్ధం చెప్పారని అన్నాడు. 'నాకు 20 ఏళ్లు వచ్చేవరకు మా కుటుంబ ఆర్థిక పరిస్థితి గురించి మా నాన్న నిజం చెప్పలేదు.. ఆయన స్థాపించిన మాలా ప్రిన్స్ బ్రాండ్ గురించి తెలిసినప్పటికీ, వ్యాపారం నష్టాల్లో ఉందని తరచూ అబద్ధం చెప్పేవారు. పింగ్‌జియాంగ్ కౌంటీలోని ఒక మధ్యతరగతి ఇంట్లో పెరిగాను.. కుటుంబం పేరు వాడుకోకుండా ప్రముఖ విద్యా సంస్థలో ప్రవేశం పొంది విద్యాభ్యాసం పూర్తిచేశాను.

గ్రాడ్యుయేషన్ తర్వాత నెలకు 800 డాలర్ల వేతనంతో మంచి ఉద్యోగం సంపాదించి అప్పులు తీర్చాలని భావించాను... అయితే ఆ సమయంలో మాకున్న ఆస్తుల గురించి నాన్న రహస్యం బయటపెట్టారు' అని తెలిపారు. సంపద గురించి రహస్యం బయటపెట్టిన తర్వాతే జాంగ్ కుటుంబం రూ.11 కోట్ల ఖరీదైన విల్లాలోకి మారింది. సాధారణ వ్యక్తిగా పెరిగితేనే.. జీవితంలో విజయం సాధించడం కోసం కష్టపడి పనిచేస్తారనేది యుడాంగ్ అభిప్రాయం. తన కుమారుడి పెంపకంలోనే ఆయన అదే సూత్రాన్ని అనుసరించారు. ఇక, వందల కోట్ల ఆస్తుల గురించి చెప్పినా.. సంస్థ బాధ్యతలు అప్పగించే విషయంలో కొడుక్కి కొన్ని షరతులు విధించారు. సమర్థతను నిరూపించుకోవాల్సిందేనని ఆయన తెగేసి చెప్పడం మరో విశేషం. మాలా ప్రిన్స్ ఈ కామర్స్ విభాగంలో పనిచేస్తున్న జాంగ్.. తన పనితీరు నచ్చితేనే కంపెనీ బాధ్యతలు కట్టబెట్టడం గురించి తన తండ్రి ఆలోచిస్తానని చెప్పినట్లు తెలిపారు. కాగా, స్ఫూర్తినిచ్చే ఈ స్టోరీ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. దీనిపై నెటిజన్లు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

ఇదంతా నమ్మశక్యంగా లేదని, కల్పితంలా ఉందని ఒకరంటే.. 'నేను ఈ కథను నమ్ముతున్నాను. ఈ బ్రాండ్ ఇటీవలి కాలంలోనే ప్రకటన ఇవ్వడం ప్రారంభించింది. ప్రిన్స్ గ్రాడ్యుయేట్ పూర్తికావడం వల్లేనేమో' అని మరొకరు అన్నారు. వందల కోట్లు ఉన్న విషయం తెలిస్తే కొడుక్కి బాధ్యత తెలియదని భావించారని కొందరు ప్రశంసిస్తున్నారు.

# ఇదేం పైత్యం తల్లీ.. 13 ఏళ్లకే ముఖానికి 100 ప్లాస్టిక్ సర్జరీలు..

ముఖం అందంగా కనిపించాలని చాలా మంది ఆశపడుతూ ఉంటారు. అందులో తప్పులేదు. కానీ దాని కోసం రకరకాల ప్లాస్టిక్ సర్జరీలు చేసుకుంటూ ఉంటారు. అలాంటి సర్జరీలు వికటించి చనిపోయినవారు, ముఖం మరింత వికారంగా తయారైన వారు చాలా మంది ఉంటారు. అయితే ఒక బాలిక మాత్రం ఏకంగా 13 ఏళ్ల నుంచే ముఖానికి ప్లాస్టిక్ సర్జరీలు చేసుకోవడం ప్రారంభించింది. ఏకంగా రూ.4 కోట్లు ఖర్చు పెట్టి 100 ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుంది. సినిమా హీరోలు, హీరోయిన్ల లాగా ఉండాలని చాలా మంది కోరుకుంటారు. అయితే వారి లాగే మారాలని చాలా మంది ముఖానికి ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకుంటూ ఉంటారు. ఇలా ప్లాస్టిక్ సర్జరీలు వికటించి ప్రాణాలు కోల్పోయిన వారిని చాలా మందిని మనం ఇప్పటికే చూశాం. అయినా కొందరు మాత్రం ఇలాంటి వాటిని చేస్తూనే ఉన్నారు. అందంగా కనిపించాలన్న వారి ఆశ.. చివరికి మరణానికి దారి తీసేలా చేస్తోంది. తాజాగా ఒక 13 ఏళ్ల బాలిక.. తనకు ఇష్టమైన హీరోయిన్ లాగా తన ముఖాన్ని మార్చుకోవాలని ప్రయత్నించి ఏకంగా ముఖానికి 100 సర్జరీలు చేయించుకుంది. ఇందుకోసం ఏకంగా రూ.100 కోట్లు ఖర్చు పెట్టింది. ఈ సంఘటన చైనాలో జరిగింది.




తూర్పు చైనాలోని జెజియాంగ్ ప్రావిన్స్‌కు చెందిన జౌ చునా అనే యువతి వయసు 18 ఏళ్లు. అయితే తనకు ఇష్టమైన చైనీస్ నటి ఎస్తేర్ యు లాగా మారాలని చిన్నతనం నుంచి కలలు కన్నది. వాటిని నిజం చేసుకునేందుకు 13 ఏళ్ల వయసు ఉన్నప్పటి నుంచే తన ముఖానికి జౌ చునా.. ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకోవడం మొదలు పెట్టింది. ఈ క్రమంలోనే 100 కన్నా ఎక్కువ ప్లాస్టిక్ సర్జరీలను చేయించుకుంది. కేవలం ఈ సర్జరీల కోసమే 4 మిలియన్ యువాన్లు (దాదాపు 563 వేల డాలర్లు) అంటే మన భారత కరెన్సీలో రూ. 4 కోట్లకు పైగా ఖర్చు పెట్టింది. ఈ విషయాన్ని సౌత్ చైనా మార్నింగ్ పోస్ట్ వెల్లడించింది. ఇంత డబ్బును గత కొన్ని సంవత్సరాలుగా తన తల్లిదండ్రుల నుంచి తీసుకుందని పేర్కొంది.

తాను దాదాపు అన్ని రకాల ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకున్నానని జౌ చునా మీడియాకు వెల్లడించింది. అందులో రినోప్లాస్టీ, బోన్ షేవింగ్ వంటివి కూడా ఉన్నాయని చెప్పింది. 10 సర్జరీలు అయ్యేసరికి ఆ బాధ భరించానని.. అయితే తన కళ్లను పెద్దవి చేయడానికి ఇకపై ఎలాంటి సర్జరీలు వద్దని డాక్టర్లు ఆమెకు సూచించారు. అయినా వినని.. జౌ చునా తీవ్ర నొప్పితో కూడుకునే బోన్ షేవింగ్ సర్జరీ చేయించుకున్నట్లు తెలిపింది. అయితే ఈ బోన్ షేవింగ్ సర్జరీ.. 10 గంటల పాటు చేశారని.. దాంతో 15 రోజుల పాటు పూర్తిగా బెడ్ రెస్ట్‌కే పరిమితం అయినట్లు వివరించింది. అయినప్పటికీ వెనక్కి తగ్గకుండా అలాంటి సర్జరీలను మళ్లీ మళ్లీ చేయించుకున్నట్లు పేర్కొంది. అయితే ఒకసారి జౌ చునాకు ఆపరేషన్ చేసిన తర్వాత మరో ఆపరేషన్ చేసేందుకు ఏ డాక్టర్ ముందుకు రాకపోవడంతో.. ప్రతిసారీ ఒక కొత్త డాక్టర్ దగ్గరికి వెళ్లినట్లు తెలిపింది. ఈ క్రమంలోనే 13 ఏళ్ల నుంచి 18 ఏళ్ల వరకు ఐదేళ్లలో మొత్తం 100 కు పైగా ప్లాస్టిక్ సర్జరీలను చేసుకున్నట్లు పేర్కొంది. ఇప్పుడు తన ముఖాన్ని ఎవరూ గుర్తించలేనంత మార్పు చెందిందని వివరించింది. తన చిన్న నాటి ఫ్రెండ్స్ ఇప్పుడు తనను గుర్తించడం లేదని.. ఇప్పటికి కూడా తనకు స్టార్ కావాలనే కోరిక మాత్రం నెరవేరలేదని చెప్పింది. చిన్నతనంలో ఉన్నపుడు తన రూపం బాగోలేదని జౌ చునా ఆందోళన చెందేది. బంధువులు, కుటుంబ సభ్యులు, ఫ్రెండ్స్ హేళన చేయడంతో ప్లాస్టిక్ సర్జరీ చేసుకోవాలని నిర్ణయించుకుంది. మొదట్లో ఈ సర్జరీలకు జౌ చునా తల్లి, తండ్రి సపోర్ట్ చేసేవారు. అయితే చాలా సర్జరీలు అయ్యేసరికి ఆమెకు మద్దతు తెలపడం వారు క్రమంగా మానేశారు. ప్రస్తుతం ఆమె ముఖాన్ని వారు అంగీకరించలేదు. మరోవైపు.. డాక్టర్లు కూడా ఇక ప్లాస్టిక్ సర్జరీలు చేయించుకోవద్దని జౌ చునాకు గట్టిగానే హెచ్చరించారు. దీంతో ఎట్టకేలకు తాను ప్లాస్టిక్ సర్జరీలు చేసుకోవడం ఆపేసినట్లు తెలిపింది.

# పోలీసు ఉద్యోగాల్లో ఒకే కుటుంబంలోని అక్కాచెల్లెళ్లు..

బిహార్‌లోని ఛప్రా జిల్లాకు చెందిన కమల్ సింగ్‌కు ఏడుగురు కుమార్తెలు, ఒక కుమారుడు. 8 మంది అమ్మాయిల్లో ఒకరు చిన్నప్పుడే చనిపోయారు. అయితే, అందరూ అమ్మాయిలేనని బంధువులు మాటలతో మానసిక వేదనకు గురిచేసేవారు. దీంతో ఆయన స్వగ్రామం వీడి, వేరే ప్రాంతానికి వచ్చి స్థిరపడ్డాడు. వ్యవసాయం చేసుకొంటూ ఇంటి వద్ద పిండి గిర్నీ నడిపేవాడు. తన కుమార్తెల సాయంతో కుటుంబం పోషణ చేస్తూ.. వారిని చదివించి ప్రయోజకులను చేశాడు. ఆడపిల్లలు అని చులకనగా మాట్లాడిన వాళ్ల నోళ్లు మూయించాడు. తల్లిదండ్రుల కష్టాన్ని చూస్తూ పెరిగిన అమ్మాయిలు.. ఆయన పేరును నిలబెట్టారు. ఏడుగురు అక్కాచెల్లెళ్లు పోలీసు శాఖతో పాటు వివిధ భద్రతా విభాగాల్లో ఉద్యోగాలు సంపాదించారు. దీంతో సెవెన్ సిస్టర్స్‌తో పాటు వారిని ఈ స్థాయికి తీసుకువచ్చిన తండ్రి పేరు ప్రస్తుతం మారుమోగుతోం ది. వివరాల్లోకి వెళ్తే బిహార్లోని ఛప్రా జిల్లాకు చెందిన కమల్ సింగ్కు 8 మంది కుమార్తెలు, ఒక కుమారుడు. వీరిలో ఒక కుమార్తె అనారోగ్య కారణంతో చిన్నప్పుడే మృతి చెందింది. దీంతో మిగతావారిని ఎంతో కష్టపడి చదవించాడు. ఒకరి తర్వాత ఒకరు ఆడపిల్లలే పుట్టడంతో సమాజం ఆయన్ను చిన్నచూపు చూసింది. ఒకానొక సమయంలో తన పూర్వీకుల సొంత గ్రామాన్ని విడిచిపెట్టి వెళ్లాల్సిన పరిస్థితి దాపురించింది. దీంతో కమల్ సింగ్ సరన్ జిల్లాలోని నాచాప్ గ్రామంలోని తన ఇంటిని ఖాళీ చేసి.. భార్యా పిల్లలతో చప్రాలోని ఎక్మాకు వచ్చేశాడు. అక్కడ వ్యవసాయం చేసుకుంటూనే తన కూమార్తెల సాయంతో ఇంటి వద్ద ఓ చిన్న పిండి మిల్లు నడిపేవారు. వీటి ద్వారా వచ్చే ఆదాయంతోనే ఏడుగురు ఆడపిల్లలను చదివించారు. ఆ సమయంలో తినడానికి కూడా తిండి ఉండేది కాదు. కానీ, తన కుమార్తెలను ఉన్నత స్థితిలో చూడాలని కలగన్నారు. తండ్రి కష్టాన్ని గ్రహించిన పిల్లలు కూడా అంతే పట్టుదలతో చదివారు. మొదటి కుమార్తె 2006లో శస్త్ర సీమ బల్ (ఎస్ఎస్‌బీ) కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికయ్యింది. ఆమె మిగతా ఆరుగురికి మార్గదర్శిగా నిలిచింది. రెండో అమ్మాయి రాణి వివాహమైన తర్వాత 2009లో బిహార్ పోలీస్ శాఖలో కానిస్టేబుల్ ఉద్యోగం సాధించింది. ఆ తర్వాత మిగతా ఐదుగురు పోలీస్, పారా మిలటరీ దళాల్లో ఉద్యోగాలను పొందారు.

# సౌదీ అరేబియా సంచలన నిర్ణయం.. మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొనాలని నిర్ణయం

సౌదీ అరేబియా తమ దేశ చరిత్రలోనే తొలిసారి ఒక సంచలనాత్మకమైన మార్పుకు శ్రీకారం చుట్టింది. ఇప్పటివరకు ఎన్నడూ లేని విధంగా మొట్టమొదటిసారి మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొనాలని నిర్ణయించింది. ఈ క్రమంలోనే మిస్ యూనివర్స్ 2024 పోటీల్లో పాల్గొనేందుకు ఒక యువతి పేరును కూడా నామినేట్ చేసింది. ఇంతకీ ఈ యువతి ఎవరు. సౌదీ అరేబియా ఇలాంటి నిర్ణయం తీసుకోవడానికి గల కారణాలు ఏంటి అనే విషయాలు ఈ స్టోరీలో చూద్దాం.

సాంప్రదాయ ఇస్లామిక్ దేశమైన సౌదీ అరేబియాలో ఇటీవల చాలా మార్పులు చోటు చేసుకుంటున్నాయి. క్రౌన్ ప్రిన్స్‌గా మహమ్మద్ బిన్ సల్మాన్ వచ్చినప్పటినుంచి ఎన్నో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకుంటున్నారు. గతంలో మహిళల హక్కులకు ప్రాధాన్యత లేని దేశంగా ఉన్న సౌదీ అరేబియా చరిత్రలోనే తొలిసారిగా మిస్ యూనివర్స్ పోటీల్లో పాల్గొనబోతోంది. సౌదీ అరేబియా అంటేనే పూర్తిగా ఇస్లామిక్ దేశం. అక్కడ ఆచారాలు, వ్యవహారాలు అన్నీ చాలా కఠినంగా ఉంటాయి. ఇక మహిళలపై మరిన్ని ఆంక్షలు ఉంటాయి. అయితే అలాంటి ఆంక్షలు, సంప్రదాయాలను పక్కన పెట్టి సౌదీ అరేబియా సంచలన నిర్ణయం తీసుకుంది. ఈసారి జరగనున్న మిస్ యూనివర్స్ పోటీల్లో తమ దేశం నుంచి కూడా ఒకరిని పోటీలో నిలపాలని నిర్ణయించింది. ఈ మేరకు తమ దేశం తరఫున 27 ఏళ్ల రుమీ అల్‌కతానీ పేరును సౌదీ అరేబియా నామినేట్ చేసింది. ఈ విషయాన్ని రుమీ అల్‌కతానీ తన ఇన్‌స్టాగ్రామ్ వేదికగా వెల్లడించారు. అయితే మిస్ యూనివర్స్ పోటీల్లో సౌదీ అరేబియా పాల్గొనడం ఇది తొలిసారి అని రుమీ అల్‌కతానీ తన పోస్టులో పేర్కొన్నారు. సౌదీ అరేబియా రాజధాని రియాద్‌కు చెందిన రుమీ అల్‌కతానీ ఇప్పటికే మిస్ సౌదీ అరేబియా కిరీటం గెలుచుకుంది. ఇక ఆ మిస్ సౌదీ అరేబియానే మిస్ యూనివర్స్ పోటీలకు కూడా హాజరు కానున్నారు. సౌదీ అరేబియాకు చెందిన ప్రస్తుత క్రౌన్ ప్రిన్స్ మహమ్మద్ బిన్ సల్మాన్ అల్ సాద్ హాయంలో.. ఆ దేశంలో ఇలాంటి సంచలన, చరిత్రాత్మక నిర్ణయాలు ఇటీవలి కాలంలో ఎక్కువగా తీసుకుంటున్నారు. ఇస్లామిక్ దేశం అయిన సౌదీ అరేబియా తన సంప్రదాయ ముద్రను తొలగించుకునేందుకు చేస్తున్న ప్రయత్నాల్లో ఇది కూడా ఒక భాగమే అని స్థానికంగా వాదనలు వినిపిస్తున్నాయి. ఇక 73 వ మిస్ యూని లవర్స్ 2024 పోటీలు ఈసారి మెక్సికోలో జరగను లన్నాయి. సెప్టెంబ ర్ 28 వ తేదీన జరగనున్న ఈ పోటీల్లో సౌదీ అరేబియా తొలిసారి పాల్గొననుంది. ఇటీవల మలేసియాలో నిర్వహించిన మిస్ అండ్ మిసెస్ గ్లోబల్ ఏషియన్ ఈవెంట్‌లో పాల్గొన్న రూమీ అల్‌కతానీ.. ప్రపంచ సంస్కృతుల గురించి తెలుసుకోవడంతోపాటు సౌదీ సంప్రదాయ, వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెప్పడమే తన ప్రయత్నమని పేర్కొన్నారు. మిస్ సౌదీ అరేబియా కిరీ టం దక్కించుకోవడంతోపాటు ప్రాంతీయంగా నిర్వహిం చిన ఎన్నో అందాల పోటీల్లో రూమీ అల్‌కతానీ పాల్గొన్నారు.



# ఆ టైమ్‌లో డబ్బులు ఆయన ఇచ్చారు



విజయ్ దేవరకొండ ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. రౌడీ స్టార్ విజయ్ దేవరకొండ దిల్ రాజు ప్రొడక్షన్లో చేసిన మొదటి చిత్రం ఫ్యామిలీ స్టార్ ఈనెల 5వ తేదీన గ్రాండ్ గా విడుదలకు కాబోతున్న విషయం తెలిసిందే. గీత గోవిందం లాంటి సినిమా తర్వాత విజయ్ పరుశురామ్ దర్శకత్వంలో చేస్తున్న సినిమా ఇదే కావడం విశేషం. దీంతో ఈ సినిమాపై ముందుగానే పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ అయ్యాయి. ఇక సినిమాలోని పాటలు టీజర్ అలాగే ట్రైలర్ కూడా మరింత హైప్ క్రియేట్ చేశాయి. మొత్తానికే సినిమా ప్రమోషన్స్ తో కూడా మంచి అంచనాలను క్రియేట్ చేసుకుంది. ఇక ఫ్యామిలీ స్టార్ సినిమా ప్రమోషన్ ఈవెంట్ మేకర్స్ సినిమాలోని అనేక రకాల విషయాలను తెలియజేశారు. అలాగే విజయ్ దేవరకొండ తన పర్సనల్ లైఫ్ లోని మరికొన్ని విషయాలను కూడా తెలియజేశాడు. దేవరకొండ మరో ఆన్సర్! తన ఆర్థిక పరిస్థితుల గురించి కూడా చెప్పాడు. ఒకానొక టైం లో హీరోగా చేసిన తర్వాత కూడా కొన్నిసార్లు డబ్బులు ఉండేవి కావు అని ఆ టైంలో వేరొకరిని అడగాల్సి వచ్చింది అని వివరణ ఇచ్చాడు. ముఖ్యంగా కోవిడ్ టైమ్ లో నాకు డబ్బులు టైట్ ఉంటే అప్పుడే దిల్ రాజు గారు బ్యాక్ టు బ్యాక్ కథలు పంపిస్తున్నారు. అయితే ఆ టైంలో స్క్రిప్టులు కాదు ముందు కొన్ని డబ్బులు ఉంటే ఇవ్వండి అని చాలా టైట్ గా ఉంది అని నేనే స్వయంగా అడిగాను. అలా అడగ్గానే దిల్ రాజు గారు వెంటనే కొన్ని డబ్బులు ఇచ్చారు అని విజయ్ దేవరకొండ తెలియజేశాడు. సాధారణంగా దిల్ రాజు అయితే ముందుగానే ఏ హీరోకి కూడా అడ్వాన్స్ ఇవ్వడు. స్క్రిప్ట్ ఓకే అయితేనే హీరో కైనా దర్శకుడు కైనా అడ్వాన్స్ ఇస్తాడు. ఈ విషయం ఇండస్ట్రీలో అందరికీ తెలుసు. ఇక విజయ్ దేవరకొండ అలా అడగగానే దిల్ రాజు ఇచ్చేశారట. విజయ్ చెప్పిన ఆ విషయాన్ని దిల్ రాజు అంగీకరిస్తూ ఆ టైంలో విజయ్ అడగగానే ఇచ్చేసాను అని అందులో పెద్దగా ఆలోచించలేదని అన్నాడు. ఇక ఇలాంటి మంచి హీరోతో సినిమా చేస్తున్నందుకు చాలా హ్యాపీగా ఉంది.. మంచి బాండింగ్ తో సినిమా కొనసాగింది అని అన్నారు. అలాగే విజయ్ తో మరో రెండు సినిమాలు చేయడానికి కూడా అగ్రిమెంట్ చేసుకున్నట్లు దిల్ రాజు వివరణ ఇచ్చాడు.

# గుండె బద్దలు కొట్టిన బుట్టబొమ్మ



పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ గత కొన్ని రోజులుగా బీ టౌన్‌లో వార్తలు వస్తూనే ఉన్నాయి. రోహన్ మెహ్రాతో పూజా హెగ్డే కనిపించే వీడియోలతో రకరకాల రూమర్లు పుట్టుకొచ్చాయి. కానీ తామిద్దరం మంచి స్నేహితులమని పూజా హెగ్డే చెబుతుంటుందట. పూజా హెగ్డే జోరు ఇప్పుడు తెలుగులో తగ్గింది. వరుసగా ఫ్లాపులు రావడంతో పూజా హెగ్డేను తెలుగు మేకర్లు పక్కన పెట్టేసినట్టుగా కనిపిస్తోంది. ఇక తమిళంలోనూ ఈ బుట్టబొమ్మకు అంతగా ఆఫర్లు రావడం లేదనిపిస్తోంది. ఇక పూజా హెగ్డేకు అంతో ఇంతో బాలీవుడ్‌లోనే ప్రాజెక్టులు వస్తున్నాయి. సల్మాన్ ఖాన్‌తో చేసిన చిత్రం డిజాస్టర్ అయింది. విజయ్ బీస్ట్ కూడా బెడిసి కొట్టేసింది. తెలుగులో అయితే హిట్టు కొట్టి చాలా రోజులు అవుతోంది. ఇక సినిమాల సంగతి పక్కన పెడితే.. పూజా హెగ్డే తన అందాలతో నెట్టింట్లో బాగానే ట్రెండ్ అవుతోంది.

ఇక ఇప్పుడు పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ నెట్టింట్లో చర్చలు జరుగుతున్నాయి. గత మూడు నాలుగేళ్లుగా పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ ఎవరనేదానిపై చర్చలు జరుగుతూనే ఉన్నాయి. తారా సుతారియ ఎక్స్ బాయ్ ఫ్రెండ్ రోహన్ మెహ్రాతో ఆ మధ్య బీ టౌన్‌లో బాగానే కనిపించింది పూజా హెగ్డే. దీంతో ఈ ఇద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, డేటింగ్ చేస్తున్నారని అంతా అనుకున్నారు. కానీ ఆ ఇద్దరూ మంచి ఫ్రెండ్స్ మాత్రమే అని తరువాత వార్తలు వచ్చాయి. మళ్లీ ఇన్ని రోజులకు ఈ ఇద్దరి మీద చర్చలు జరుగుతున్నాయి. నెట్టింట్లో ప్రస్తుతం ఒక వీడియో బాగానే ట్రెండ్ అవుతోంది. ఇది పాతదా? కొత్తదా? అన్న విషయం క్లారిటీ లేదు. కానీ అతను మాత్రం పూజా హెగ్డే బాయ్ ఫ్రెండ్ అంటూ కామెంట్లు కనిపిస్తున్నాయి. దీంతో పూజా హెగ్డే ఫ్యాన్స్ బ్రోకెన్ హార్ట్ సింబల్స్‌ను షేర్ చేస్తున్నారు. ఎంత పని చేశావ్ బుట్టబొమ్మ అంటూ తెగ తల్లడిల్లిపోతోన్నారు. ప్రస్తుతం కారులో పూజా హెగ్డే, అతగాడు ఉన్న వీడియో మాత్రం చక్కర్లు కొడుతోంది.

# నిండిపోయిందన్న అనుపమ



టిల్లు స్క్వేర్ సినిమాకు థియేటర్లో అదిరిపోయే రెస్పాన్స్ వస్తోంది. చూస్తుంటే వీకెండ్‌లోనే అన్ని ఏరియాల్లోనే బ్రేక్ ఈవెన్ కొట్టేలా ఉంది. నిర్మాత నాగవంశీ అన్నట్టుగా ఈ మూవీ వంద కోట్ల క్లబ్బులో జాయిన్ అయ్యేలా ఉంది. ఇప్పటికే దగ్గరదగ్గరగా యాభై కోట్ల గ్రాస్ మార్క్‌ను టిల్లు గాడు తన జేబులో వేసుకున్నాడని తెలుస్తోంది.

అనుపమ ప్రస్తుతం టిల్లు స్క్వేర్ సక్సెస్‌తో ఫుల్ జోష్‌లో ఉందనిపిస్తోంది. అనుపమకు ఇది చాలా కొత్త పాత్ర. ఎప్పుడూ అనుపమ పక్కింటి అమ్మాయిలా, పద్దతైన పాత్రల్లో కనిపిస్తూ ఉండేది. కానీ మొదటి సారిగా తన హద్దుల్ని చెరిపేసుకుంది. రొమాంటిక్ సీన్లలో రెచ్చిపోయింది. లెక్కలేనన్ని లిప్ లాక్‌లు పెట్టేసింది. ఇక బోల్డ్ సీన్లకు కొదువే లేకుండాపోయింది. తన కెరీర్‌లోనే ఇదొక భిన్నమైన, టర్నింగ్ పాయింట్ లాంటి కారెక్టర్‌ను అనుపమ పోషించింది. ఈ మూవీ హిట్టయింది కాబట్టి.. ఇకపై అనుపమకు ఇలాంటి రోల్స్ బాగానే వస్తాయి.

పైగా తాను మొదటి సారి చేసిన ఈ ప్రయోగానికి మంచి స్పందన వస్తుండటంతో అనుపమ కూడా ఫుల్ ఖుషీ అవుతున్నట్టుగా ఉంది. ఇక టిల్లు స్క్వేర్‌కు వస్తున్న స్పందన చూసి యూనిట్ కూడా హ్యాపీగానే ఉన్నట్టుగా ఉంది. ఇక ఈ మూవీకి మంచి కలెక్షన్లు వస్తున్నాయి. చూస్తుంటే వీకెండ్‌లోనే ఈ మూవీ బ్రేక్ ఈవెన్ అవుతుందని అంటున్నారు. ఇప్పటికే చాలా ఏరియాల్లో బ్రేక్ ఈవెన్‌కు దగ్గరగా వచ్చిందని అంటున్నారు. ఇక సండే కలెక్షన్ల కూడా కలిపితే చాలా చోట్ల బ్రేక్ ఈవెన్ అవుతుందని చెబుతున్నారు.

ఇక ఈ మూవీని థియేటర్లో చూసి అన్ని వర్గాల ప్రేక్షకులు ఎంజాయ్ చేస్తున్నారు. రొమాంటిక్ సీన్లకు ఓ తాత ముసిముసి నవ్వులు నవ్వుతూ, సిగ్గు పడ్డ వీడియో ఒకటి బాగానే ట్రెండ్ అయింది. ఈ వీడియో చివరకు అనుపమ వద్దకు చేరుకుంది. ఈ వీడియో చూసి గుండె నిండిపోయిందన్నట్టుగా ఆమె తన ఇన్ స్టా స్టోరీలో పెట్టేసుకుంది. టిల్లు స్క్వేర్ సినిమా బ్లాక్ బస్టర్ దిశగా వెళ్తుండటంతో మూడో పార్టుని కూడా మేకర్లు అనౌన్స్ చేశారు. టిల్లు క్యూబ్ ఉంటుందని నిర్మాతలు ప్రకటించారు. డీజే టిల్లులో రాధికగా నేహా శెట్టి, టిల్లు స్క్వేర్‌లో లిల్లీగా అనుపమ అదిరిపోయే పర్ఫామెన్స్‌లు ఇచ్చారు. మరి ఈ మూడో పార్టులో ఎవరు హీరోయిన్‌గా ఉంటారో చూడాలి.

# చూసుకోరు వెధవలు!..

మెగాస్టార్ చిరంజీవి తన మిడిల్ క్లాస్ కష్టాలు.. మిడిల్ క్లాస్ థాట్స్‌ని చెప్పుకొచ్చాడు. ఇక తనకు ఫ్యామిలీ స్టార్ అంటే తన తండ్రిగారే అని చెప్పుకొచ్చాడు. ఇక మిడిల్ క్లాస్ గురించి చెబుతూ చిరంజీవి అన్న మాటలు నెట్టింట్లో బాగానే వైరల్ అవుతోన్నాయి. విజయ్ దేవరకొండ, చిరంజీవి కలిసి డీఎంఎఫ్ (డిజిటిల్ మీడియా ఫెడరేషన్) ఈవెంట్‌లో పాల్గొన్న సంగతి తెలిసిందే. ఆదివారం ఏర్పాటు చేసిన ఈ ఈవెంట్‌లో విజయ్ ఎన్నో ప్రశ్నలను సంధించగా.. వాటికి చిరు ఎంతో ఫన్నీగా సమాధానాలు ఇచ్చారు. ఇక మిడిల్ క్లాస్ మెంటాలిటీస్ అంటూ విజయ్ తీసిన టాపిక్ ఎంతో సరదాగా సాగింది. ఈ స్థాయికి వచ్చినా కూడా షాంపు బాటిల్ చివర్లో.. నీళ్లు పోసి.. షేక్ చేసి వాడుకుని.. వదిలేస్తాను అంటూ విజయ్ దేవరకొండ చెప్పుకొచ్చాడు. ఇక చిరంజీవి సైతం ఇలాంటి పనులే చేస్తుంటాడట. విజయ్ అలా తన పద్దతుల గురించి చెబుతూ చిరంజీవి ఫుల్ ఎగ్జైట్ అయ్యాడు. తాను కూడా అలానే చేస్తానంటూ చెప్పుకొచ్చాడు. షాంపుని అలానే వాడుతానని, కొత్త సబ్బు, పాత సబ్బుని కలిపి ఓ సబ్బుగా కంప్రెస్ చేసి వాడుతాను అని తెలిపాడు. ఇంట్లో లైట్లు ఆన్ చేసి పెడుతారు.. గీజర్ ఆన్ చేసి పెడుతుంటారు.. అవన్నీ తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి బంద్ చేస్తానని చెప్పుకొచ్చాడు. మొన్నే రామ్ చరణ్ బ్యాంకాకో ఏటో వెళ్లాడు.. వెళ్లేటప్పు డు రూంలో లైట్లు ఆన్ చేసి వెళ్లాడు.. వెధవలు ఆన్ చేయరు అని.. తానే ఫోన్ నుంచి ఆపరేట్ చేసి వాటిని ఆఫ్ చేశానంటూ చిరంజీవి ఫన్నీగా చెప్పుకొచ్చాడు. ఇలాంటి మిడిల్ క్లాస్ మెంటాలిటీ అవసరం అని, అన్నీ పొదుపుగా వాడుకోవాలని, కరెంటు, నీరు అన్నీ చాలా ముఖ్యమైనవని తెలిపాడు. ప్రస్తుతం బెంగళూరులోని ఫాంహౌస్‌లోనూ ఇంకుడు గుంతలు కట్టించానని, బెంగళూరు నీటి కష్టాలు వచ్చాయని.. అందుకే ముందు జాగ్రత్త తీసుకోవాలని సూచించాడు.

# ప్లానింగ్‌కి తిరుగు ఉంటుందా..?



రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఇంటర్నేషనల్ లెవెల్‌లో భారీ క్రేజ్ తెచ్చుకున్న రాజమౌళి తను చేయబోతున్న నెక్స్ట్ సినిమా కోసం పెద్ద ప్లానింగ్ లోనే ఉన్నాడని తెలుస్తుంది. రీసెంట్‌గా జపాన్‌లో స్పెషల్ ప్రీమియర్ కోసం వెళ్లిన రాజమౌళి అక్కడ తన తర్వాత సినిమా కోసం ఎదురుచూస్తున్న ఫ్యాన్స్ కోసం స్పెషల్ అప్డేట్ ఇచ్చి సర్ ప్రైజ్ చేశాడు. మహేష్‌తో తను సినిమా చేస్తున్నానని రాజమౌళి మన దగ్గర ఎక్కడ ప్రస్తావించలేదు కానీ జపాన్ ఆడియన్స్ కు ఆ విషయాన్ని కన్ఫర్మ్ చేశాడు. ఈ సినిమా కథ గురించి అప్పట్లో విజయేంద్ర ప్రసాద్ సౌత్ ఆఫ్రికా రైటర్ విల్బర్ స్మిత్ బుక్స్ ఆధారంగా మహేష్ సినిమా స్క్రిప్ట్ రాస్తున్నామని అన్నారు, ఫారెస్ట్ అడ్వెంచర్ గా రాబోతున్న ఈ సినిమా ఆడియన్స్ అంచనాలకు మించి ఉండేలా రాజమౌళి ప్లాన్ చేస్తున్నారట. జక్కన్న ప్లాన్ చేస్తే దానికి తిరుగు ఉండదు. ఇప్పటికే ప్రీ ప్రొడక్షన్ వర్క్ పూర్తి చేసుకున్న ఈ సినిమా త్వరలో సెట్స్ మీదకు వెళ్లనుంది. రాజమౌళి మహేష్ కాంబో సినిమాకు డైలాగ్స్ ని సాయి మాధవ్ బుర్రా రాస్తున్నారని తెలుస్తుంది. ఆర్ఆర్ఆర్ సినిమాకు ఆయన మాటలు అందించారు. రాజమౌళి తెరకెక్కించే సన్నివేశానికి సాయి మాధవ్ బుర్రా మాటలు మరింత వెయిట్ తెచ్చేలా చేస్తాయి. ప్రస్తుతం సాయి మాధవ్ బుర్ర సినిమాకు డైలాగ్స్ రాసే పనిలో ఉన్నారని తెలుస్తుంది.' రాజమౌళి మహేష్ నిర్మాతలు త్వరలో ఒక ప్రెస్ మీట్ తో సినిమా గురించి డీటైల్స్ చెబుతారని తెలుస్తుంది. భారీ యాక్షన్ మూవీగా రాబోతున్న ఈ సినిమా కోసం మహేష్ ఇప్పటికే తన కొత్త లుక్ కోసం ప్రయత్నిస్తున్నాడు. మహేష్ ని ఇప్పటివరకు ఎవరు చూపించని విధంగా రాజమౌళి చూపించబోతున్నారని అర్థమవుతుంది. ట్రిపుల్ ఆర్‌తో ఇంటర్నేషనల్ మార్కెట్ ని టచ్ చేసిన రాజమౌళి మహేష్ సినిమాను హాలీవుడ్ ఆడియన్స్‌ని కూడా దృష్టిలో పెట్టుకుని తెరకెక్కిస్తున్నట్టు తెలుస్తుంది. అంతేకాదు సినిమాను తన రెగ్యులర్ సినిమాల్లా 3, 4 ఏళ్లు కాకుండా త్వరగా ఫినిష్ చేసి రిలీజ్ చేయాలని చూస్తున్నాడు రాజమౌళి. కేవలం తెలుగు సినిమాలతోనే పాన్ ఇండియా క్రేజ్ తెచ్చుకున్న మహేష్ రాజమౌళి సినిమాతో నేషనల్ లెవెల్ లో కాదు పాన్ వరల్డ్ లెవెల్‌లో సెన్సేషన్ సృష్టిస్తాడని ఫ్యాన్స్ బలంగా నమ్ముతున్నారు. అందుకే ఈ సినిమా సెట్స్ మీదకు వెళ్తుందా అని సూపర్ స్టార్ ఫ్యాన్స్ సూపర్ ఎగ్జైటెడ్ గా ఉన్నారు.

# మరీ అంత ప్రేమ ఏంటి శ్రీవల్లి...!



రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. పుష్ప మరియు యానిమల్ సినిమాలతో పాన్ ఇండియా స్టార్ డమ్ దక్కించుకున్న రష్మిక మందన్న ప్రస్తుతం వరుసగా సినిమాలు చేస్తూ దూసుకు పోతుంది. ఇప్పటికే పుష్ప 2 సినిమాలో నటిస్తున్న ఈ అమ్మడు తమిళంలో ధనుష్‌కి జోడీగా ఒక సినిమా లో, హిందీలో ఒకటి రెండు సినిమాల్లో నటిస్తోంది. ఇంత బిజీగా ఉన్న రష్మిక మందన్న కొన్నాళ్లుగా వర్కౌట్స్ మానేశాను... మళ్లీ మొదలు పెట్టాను అంటూ ఇటీవల సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఇప్పుడు రష్మిక మందన్న రెండు మూడు లేడీ ఓరియంటెడ్ సినిమాలను కూడా చేస్తున్న విషయం తెల్సిందే. సోషల్ మీడియా లో రెగ్యులర్ గా పోస్టులు పెట్టే రష్మిక తాజాగా ఆసక్తికర పోస్ట్ షేర్ చేసింది. తన పెట్ డాగ్ ను బెడ్ పై పడుకోబెట్టుకుని సోషల్ మీడియాలో ఆ ఫోటోను షేర్ చేసింది. నా ఉదయం ఈమెతో చాలా బెస్ట్ గా మారుతుంది అంటూ ఈ ఫోటోకు రష్మిక మందన్న లవ్ ఈమోజీని షేర్ చేసి మరీ కామెంట్ చేసింది. అందమైన ఈ ఫోటోకి నెటిజన్స్ క్యూట్ గా ఉందంటూ తెగ కామెంట్స్ చేస్తున్నారు. ఒక పెట్ డాగ్‌పై ఇంత అభిమానం, ప్రేమ ఏంటి అమ్మడు అంటూ చాలా మంది ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ స్థాయిలో ఒక పెట్‌ను ప్రేమించిన సెలబ్రి టీని మేము చూడలేదు అంటూ కొందరు సోషల్ మీడియాలో మాట్లాడుకుంటూ ఉన్నారు. మొత్తానికి రష్మిక తన పెట్ లవ్ ను ఇలా చూపించి అందరిని ఆశ్చర్య పరిచింది. రష్మిక మందన్న బాలీవుడ్ లో చేసిన గత చిత్రాలు బాక్సాఫీస్ వద్ద నిరాశ పరిచినా కూడా యానిమల్ సినిమాతో స్టార్ హీరోయిన్ ఇమేజ్ ను సొంతం చేసుకుంది. దాంతో కచ్చితంగా ముందు ముందు హిందీలో సినిమాలు చేసే అవకాశాలు ఉన్నాయి అంటూ వార్తలు వస్తున్నాయి.

# ఇంటర్నేషనల్ లెవల్లో



సూపర్ స్టార్ మహేష్ బాబు 'గుంటూరు కారం' సినిమా ఈ ఏడాది సంక్రాంతికి రిలీజై ఫర్వాలేదనిపించింది. త్రివిక్రమ్ డైరెక్షన్‌లో వచ్చిన ఈ సినిమా థియేటర్లో కంటే ఓటీటీలో పెద్ద హిట్ అవ్వడం విశేషం. ఇక ఈ చిత్రంలో కుర్చీ మడతపెట్టి సాంగ్ మాత్రం ఓ ఊపు ఊపేసింది. ఇందులో మహేష్ బాబు-శ్రీలీల వేసిన స్టెప్పులకి థియేటర్లు దద్దరిల్లిపోయాయి. ఇక సోషల్ మీడియాలో అయితే ఈ పాటకి కుర్రాళ్లు అందరూ తెగ స్టెప్పులేశారు. అయితే తాజాగా ఈ పాట మరో అరుదైన గుర్తింపు కూడా దక్కించుకుంది.

గ్లోబల్ స్థాయిలో... తాజాగా కుర్చీ మడతపెట్టి సాంగ్‌ను అమెరికాలోని హ్యూస్టన్‌లో ప్లే చేశారు. అక్కడ టయోటా సెంటర్‌లో జరిగిన (నేషనల్ బాస్కెట్ బాల్ అసోసియేషన్) గేమ్ హాఫ్‌టైమ్‌లో ఈ పాటకి కొంతమంది డ్యాన్స్ చేశారు. దీంతో ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. కుర్చీ మడతపెట్టి సాంగ్ గల్లీ నుంచి గ్లోబల్ స్థాయికి చేరిందంటూ మహేష్ ఫ్యాన్స్ పోస్టులు పెడుతున్నారు. థమన్ కంపోజ్ చేసిన ఈ పాటలో మహేష్ బాబు- శ్రీలీల వేసిన స్టెప్పులకి ఫ్యాన్స్ ఫ్యూజులు ఎగిరిపోయాయి. ఇక యూట్యూబ్‌లో అయితే ఇప్పటివరకూ ఈ వీడియో సాంగ్‌కి 158 మిలియన్ల వ్యూస్ వచ్చాయి. ఈ పాటను శేఖర్ మాస్టర్ కంపోజ్ చేశారు.

# మరో శివుడు..



పోస్టర్ తోనే కిక్ ఇచ్చారుగా! ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. టాలీవుడ్ లో దేవుళ్ల చరిత్రతోపాటు వివిధ అంశాల ఆధారంగా ఇప్పటికే అనేక సినిమాలు తెరకెక్కిన విషయం తెలిసిందే. వాటిలో చాలా మూవీలు సూపర్ హిట్ అయ్యాయి. ఇప్పటికీ ఎవర్ గ్రీన్ గా ఉంటాయి. అయితే శివుడి పాత్రతో ఇప్పుడు మరికొన్ని సినిమాలు రాబోతున్నాయి. ప్రస్తుతం మంచు విష్ణు డ్రీమ్ ప్రాజెక్ట్ భక్త కన్నప్పలో కూడా శివ భక్తుడి జీవిత చరిత్రగా తెరకెక్కుతోంది. అందులో ప్రభాస్ శివుడిగా కనిపించబోతు న్న విషయం తెలిసిందే. ఇప్పుడు టాలీవుడ్ లో శివుడి కాన్సెప్ట్ తో మరో సినిమా తెరకెక్కుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థల్లో ఒకటైన అభిషేక్ పిక్చర్స్.. కొత్త మూవీ అనౌన్స్ చేసింది. ఎలాంటి వివరాలు వెల్లడించకుండా నేరుగా ప్రీ లుక్ పోస్టర్ ను రిలీజ్ చేసింది. తెలుగు కొత్త సంవత్సరం ఉగాది పండుగ రోజు అంటే ఏప్రిల్ 9వ తేదీన సినిమా టైటిల్ ను ప్రకటించనున్నట్లు అభిషేక్ పిక్చర్స్ వెల్లడించింది. "స్మరామి నారాయణ తత్వ మవ్యయం.. ఓ గంభీరమైన సాహసం జరుగుతోంది. సినిమాటిక్ అనుభవాన్ని ఆస్వాదించడానికి సిద్ధంగా ఉండండి. థండర్ స్టూడియోస్ తో కలిసి మా ప్రొడక్షన్ నెం.9ను ఇక్కడ ఆవిష్కరిస్తున్నాం. ఏప్రిల్ 9న టైటిల్ ప్రకటన కోసం చూస్తూనే ఉండండి" అంటూ సోషల్ మీడియాలో అభిషేక్ పిక్చర్స్ సోమవారం షేర్ చేసింది. దీంతోపాటు ఎలక్ట్రిఫియింగ్ పోస్టర్‌ను షేర్ చేసింది. పోస్టర్‌లో భీకరమైన అవతారంలో ఉన్న శివుడు.. కొత్త విశ్వంలోకి ప్రవేశిస్తున్నట్లు కనిపిస్తున్నారు. నేలపై అంతా పుర్రెలు ఉండగా.. చుట్టూ అగ్నికీలలు వ్యాపిస్తున్నాయి. అక్కడికి కాస్త దూరంలో మంచు పర్వతం ఉంది. శివుని ముఖాన్ని చూపించలేదు మేకర్స్. కానీ చాలా కోపంగా ఉన్నట్లు మాత్రం కనిపిస్తున్నారు. మొత్తానికి ఈ సినిమాతో ఆడియన్స్ ను సరికొత్త ఫాంటసీ ప్రపంచంలోకి తీసుకెళ్లనున్నారు నిర్మాత అభిషేక్ నామా. ప్రస్తుతం నెట్టింట ఈ పోస్టర్ పై జోరుగా చర్చ సాగుతోంది. మంచి కాన్సెప్ట్ తో ఈ సినిమా తెరకెక్కిస్తున్నట్లు అర్థమవుతోందని కామెంట్లు పెడుతున్నారు నెటిజన్లు. ప్రీ లుక్ పోస్టర్ తో ఓ రేంజ్ లో అంచనాలు క్రియేట్ అయ్యాయని చెబుతున్నారు. అభిషేక్ నామా.. భారీ బడ్జెట్ తో ఈ సినిమా రూపొందిస్తున్నట్లు అనిపిస్తోందని అంటున్నారు. ఏదేమైనా మరో 8 రోజులు ఆగితే కానీ.. సినిమాకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియవు. మరి మహా శివుడిగా ఏ హీరో కనిపిస్తాడో చూడాలి.